తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
20 ఆగస్టు 2026

# చెదరని జ్ఞాపకం ఫొటోగ్రఫీ





- మధురక్షణాలను పదిలపరిచేది ఫొటోగ్రఫీ
- జిల్లా వ్యాప్తంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 19(జనంసాక్షి):** కేమెరాలో బంధించిన ఎన్ని రోజులైనా.. ఎన్నేళ్లయినా గుర్తుండిపోయేలా ఒక్క ఫొటో చెదరని జ్ఞాపకంగా మిగిలిపోతుంది. ఒక మాట చెబితే ఒక రోజు.. లేదా జ్ఞాపక శక్తిని బట్టిరెండు రోజులు గుర్తుంటుంది. కానీ మన రూపాన్ని కెమెరాలో బంధించి గుర్తుకు వచ్చినప్పుడల్లా నిక్షిప్తం చేస్తుంది ఫొటో.. అవి చిరకాలం గుర్తుండి పోయేలా మధుర జ్ఞాపకాలను మనకు గుర్తు చేస్తుంది. జిల్లా వ్యాప్తంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా జిల్లా కేంద్రమైన సంగారెడ్డి, సదాశివపేట, పటాన్చెరు, జహీరాబాద్, జోగిపేట్, నారాయణఖేడ్ తదితర పట్టణాలలో ఘనంగా నిర్వహించారు.

**స్మార్ట్ ఫోన్లతో ఫొటోగ్రాఫర్లకు దెబ్బ......**

ఒకప్పుడు ఫొటోగ్రాఫర్లకు సమాజంలో మంచి గుర్తింపు, డిమాండ్ ఉండేవి. క్రమేణా ఆపరిస్థితులు మారాయి. మారుతున్న కాలంతో పాటు వివిధ రకాల మోడళ్లలో వస్తున్న స్మార్ట్ ఫోన్లు మార్కెట్ ను ముంచెత్తుతున్నాయి. వీటి దెబ్బకు ఫొటోగ్రాఫర్లకు బేరాలు లేక జీవనోపాధి దెబ్బతింటుంది. ఆధునాతన టెక్నాలజీతో మార్కెట్లోకి వస్తున్న స్మార్ట్‌ఫోన్ల వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారు. ప్రస్తుతం చిన్నపాటి కార్యక్రమాలకు ఫొటోగ్రాఫర్లను పిలవడం మానే శారు. దాంతో పెళ్ళిళ్ల సీజన్‌లో తప్ప మిగిలిన సమయాల్లో పని ఉండటం లేదని పలువురు ఛాయాచిత్ర కారులు వాపోతున్నారు. జిల్లాలోని మండల కేంద్రాలలో ఫొటో స్టూడియోలు నడిపిస్తున్న వారు ప్రస్తుత టెక్నాలజీకి తట్టుకోలేక ఫొటో స్టూడియోలు మూసి వేసుకుంటున్నారు.

**ఉపాధి కరువైంది...**

నేను ఈ వృత్తిలోకి వచ్చి 15 ఏళ్లైంది. గతంలో ఫొటో, వీడియో కెమెరాలు తక్కువ ధరకు వచ్చేవి. ఇప్పుడు అదే కెమెరాలకు లక్షలు వెచ్చించాల్సి వస్తోంది. అంత ఆర్థిక స్థోమత, కంప్యూటర్ పరిజ్ఞానం లేక బతుకుదెరువు కోసం వేరే మార్గం చూసుకుంటున్నా. నూతన టెక్నాలజీ పై ఫొటోగ్రాఫర్లకు అవగాహన కల్పించే దిశగా ప్రభుత్వం ఆలోచించాలి.

**- శరణప్ప (ఫొటోగ్రాఫర్) నారాయణఖేడ్...**



**కెమెరాల అప్డేట్పై శిక్షణ ఇవ్వాలి.....**

ప్రస్తుతం ఫుల్ ఫ్రేమ్ కెమెరాల యుగం నడుస్తోంది. వీటిపై జిల్లాలో చాలామంది ఫొటోగ్రాఫర్లకు అవగా హన లేదు. ఆ కెమెరాల వినియోగంలో అప్డేడేట్ కాలేకపోతున్నారు. ప్రభుత్వం అలాంటి వారికి శిక్షణ తరగతులను ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

**- వెంకట్ (ఫొటోగ్రాఫర్) బుధేర**





చాలాకాలం నుంచి ఈ వృత్తిలో ఉన్నా వారినీ గుర్తించి ప్రభుత్వం వారికి తగిన ప్రోత్సాహం అందించి రుణాలు అందించాలి.

## బీచుపల్లి గురుకులం, ఆలయం, పుష్కర ఘాట్‌ను తనిఖీ చేసిన కలెక్టర్



**ఎర్రవల్లి, ఆగస్టు 19 (జనంసాక్షి):**
జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం బీచుపల్లిలోని గురుకుల పాఠశాల, ఆంజనేయ స్వామి దేవాలయం, పుష్కర ఘాట్‌లను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా గురుకుల పాఠశాల, కళాశాలను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. డైనింగ్ హాల్, డార్మెంటరీ, వాష్ రూమ్‌లను పరిశీలించారు. విద్యార్థులతో భోజనం, చదువు గురించి అడిగి వివరాలు తెలుసుకున్నారు.అనంతరం బీచుపల్లి ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్లారు. ఆలయ ఈవో పురేందర్, అర్చకులు కలెక్టర్‌కు పూర్ణకుంభ స్వాగతం పలికి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాలువా, పూలమాలతో సన్మానించారు.ఆలయ ప్రాంగణం, పుష్కర ఘాట్, పరిసర ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్ జాతీయ రహదారి 44కి అతి సమీపంలో పవిత్ర పుణ్యక్షేత్రం ఉన్నా పరిశుభ్రత లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెత్త లేకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.నదీతీరంలో మత్స్యకారులు ప్రమాదాల సమయంలో ప్రజల ప్రాణాలు కాపాడుతున్నారని, వారికి లైఫ్ జాకెట్లు, టార్చ్ లైట్లు, రక్షణ తాళ్లు, రెస్క్యూ బోట్ వంటి కనీస వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాత్రి సమయంలో పర్యవేక్షణకు కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. నది తీర ప్రాంతాలను అపరిశుభ్రంగా ఉంచవద్దని అధికారులకు తెలిపారు.ఈ తనిఖీలో గురుకుల ప్రిన్సిపల్ శ్రీనివాస్,ఉపాధ్యాయులు, ఆలయ సిబ్బంది, స్థానిక ఎంఆర్వో నరేష్, పంచాయతీ కార్యదర్శి అరుణ, ఆర్ఐ, గ్రామ పెద్దలు, మత్స్యకారులు పాల్గొన్నారు.

## భూత్పూర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్ తనిఖీ చేసిన టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ





**భూత్పూర్ ఆగస్టు 19(జనంసాక్షి):**
భూత్పూర్‌లోని 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను టీజీఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి బుధవారం తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా సబ్‌స్టేషన్ పనితీరును పరిశీలించిన సీఎండీ సబ్‌స్టేషన్‌పై ఉన్న విద్యుత్ లోడ్, ప్రస్తుతం కొనసాగుతున్న విద్యుత్ సరఫరా పరిస్థితులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. సబ్‌స్టేషన్ నుంచి ఎన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా జరుగుతోంది, ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో ఏమైనా అంతరాయాలు, వోల్టేజీ సమస్యలు ఉన్నాయా అనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.
విద్యుత్ వినియోగం, డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చర్యలు చేపట్టాలని సీఎండీ అధికారులకు సూచించారు.



సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల విద్యుత్ సరఫరా పరిస్థితులు, సాంకేతిక సమస్యలు, లోడ్ వివరాలను అధికారులు సీఎండీకి వివరించారు. ఈ తనిఖీలో టీజీఎస్పీడీసీఎల్ ఎస్.ఈ.భీమ నాయక్ డి.ఈ చంద్ర మౌళి, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏడు నెలలైనా ఒక్క అభివృద్ధి లేదు-సూజితా విశ్వేశ్వర్

- పాత ఎజెండా పనుల లెక్కలు ఎక్కడ-మినట్ బుక్ ఎక్కడ -రాగ అరుణ్
- జహీరాబాద్ మున్సిపల్ సమావేశం వాయిదా...







**జహీరాబాద్, ఆగస్టు 19 (జనంసాక్షి):** జహీరాబాద్ మున్సిపల్ సర్వసభ్య సమావేశం వాడీవేడిగా సాగి చివరకు వాయిదా పడింది. మున్సిపల్ మండలి ఏర్పడి ఏడు నెలలు గడిచినా తమ 32వ వార్డులో ఒక్క అభివృద్ధి పని జరగలేదని సభ్యురాలు మజ్జిగ సూజితా విశ్వేశ్వర్ చైర్మన్‌ను నిలదీశారు. పార్కులు, క్రీడా ప్రాంగణాలను శుభ్రపరచి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని ఎన్నిసార్లు కోరినా పట్టించు కోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.
సభ ప్రారంభంలో టీఆర్ఎస్, ఎంఐఎం సభ్యులు తమ వార్డుల్లో పనులు జరగడం లేదని, అధికార పక్షం వార్డులకే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. వార్డుల వారీగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం చైర్మన్ యూనస్ కొత్త అభివృద్ధి పనుల ఎజెండాను ప్రవేశపెట్టగా, కాంగ్రెస్ సభ్యులు రాగ అరుణ్, శ్రీధర్ రెడ్డి అడ్డుకున్నారు. గత సమావేశంలో ఆమోదించిన రూ.7 కోట్లకు పైగా పనుల వివరాలు, మినట్ బుక్ చూపించాలని డిమాండ్ చేశారు. ముందుగా పాత పనుల లెక్కలు చెప్పాలని పట్టుబట్టడంతో చైర్మన్ సభను వాయిదా వేశారు. మరోవైపు కాంగ్రెస్ సభ్యుడు నవాజ్ చేసిన వ్యాఖ్యలపై టీఆర్ఎస్, బీజేపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేసి క్షమాపణ కోరారు. చివరకు నవాజ్ క్షమాపణ చెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

## సన్నారకం సాగు చేస్తున్న రైతులు వరి రకాన్ని ఆన్లైన్లో నమోదు చేయాలి: ఏవో లావణ్య



**శివ్వంపేట, ఆగస్ట్ 19(జనంసాక్షి):** 2026-27 సంవత్సరానికి గాను ఈ ఖరీఫ్ సీజన్లో సన్నారకాలను సాగు చేస్తున్న రైతులు వరి రకాలను ఆన్లైన్లో నమోదు చేయించాలని మండల వ్యవసాయ అధికారి లావణ్య పేర్కొన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ సన్న రకాల సాగు చేసిన రైతులకు ప్రభుత్వం అందించే బోనస్‌కు సంబంధించిన వివరాలను వెల్లడించారు. వరిలో సన్న రకాలు బీపీటీ 5204, ఆర్ఎన్ఆర్ 15048, హెచ్ఎంటీ సోనా, జైశ్రీరాం, కేఎన్ఎం 1638, డబ్ల్యూజీఎల్ 44 సిద్ధి, కేఎన్ఎం 7715ల రకాలకు మాత్రమే ప్రభుత్వం క్వింటాలకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని ఆమె చెప్పారు. ఆన్లైన్లో నమోదు చేసుకోని రైతుల సన్న రకం ధాన్యాన్ని ప్రభుత్వ కోనుగోలు కేంద్రాల ద్వారా కోనుగోలు చేయడం జరుగదని, అలాగే వారికి క్వింటాలుకు రూ 500 బోనస్ కూడా వర్తించదన్నారు.

## గృహలక్ష్మితో సమకూరుతున్న సొంతింటి కల: మాజీ జెడ్పిటిసి చంద్రప్ప



**న్యాల్‌కల్, ఆగస్టు 19(జనంసాక్షి):** అర్హులైన పేదలకు సొంతింటికల తీర్చేందుకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కొనసాగిస్తున్న "గృహ లక్ష్మి" పథకంతో ఎంతో ప్రయోజనం సమకూరనుందని, అరులైన ప్రతి ఒక్కరూ గృహలక్ష్మి పథకాన్ని సద్వినిగం చేసుకోవాలని మాజీ జెడ్పిటిసి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుంజేటి చంద్రప్ప అన్నారు. బుధవారం మండలంలోని గుంజేటి గ్రామంలో గృహలక్ష్మి పథకం ద్వారా నిర్మించిన లబ్ధిదారు సుజాత - నాగిశెట్టికి చెందిన ఇందిరమ్మ ఇల్లును స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో అడివిప్ప, సదానంద్, విశ్వనాథ్, వీరన్న, మారుతి, సాంబశివుడు, మల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు రాజకీయంగా ఎదగాలి



**మెదక్ టౌన్, ఆగస్టు 19 (జనంసాక్షి):** మహిళలు రాజకీయంగా ఎదిగి, అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటాలని మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పట్లోల్ల మల్లికా అన్నారు. మెదక్ జిల్లా మహిళా మోర్చా కార్యవర్గాన్ని జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పట్లోల్ల మల్లికా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి, నూతనంగా ఎన్నికైన సభ్యులకు బాధ్యత పత్రాలను అందజేశారు.
జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శులుగా ఇప్ప అఖిల, మేకల లావణ్యలను, ఉపాధ్యక్షులుగా పబ్బ రాజమణి, కమ్మరి మౌనిక, లింగాల మమత, సరిత, శైలజ శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు. కార్యదర్శులుగా రాజమణి, రాజేశ్వరీ, స్వప్న, నాగలక్ష్మిలను, కోశాధికారిగా నాయిని యశోదను, ఐటీ సెల్ బాధ్యతలకు ఈర్ల రేఖను నియమించారు. నూతనంగా ఎన్నికైన వారికి పార్టీ నాయకులు బాధ్యత పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు ఈర్ల రంజిత్ రెడ్డి, శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు జనార్ధన్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రాములు నాయక్, మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఖిచ్చి గ్యాన్ సింగ్, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు నగేష్ గౌడ్, సూర్యబాబు తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్‌లో.. ఇసుకకు వేలం



**పాపన్నపేట,ఆగస్టు 19(జనంసాక్షి):** సీజ్ చేసిన ఇసుకకు ఈ నెల 25న బహిరంగ వేలం నిర్వహిస్తామని పాపన్నపేట తహశీల్దార్ సతీష్ కుమార్ తెలిపారు. కాగా ఈ 154 ట్రిప్పుల అనుమతి లేని ఇసుకను గత నెల 21 న కుర్తివాడ గ్రామం మంజీరా నది శివారులో రెవెన్యూ,పోలీస్,మైనింగ్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి సీజ్ చేశారు. ఈ వేలం మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు గిర్దావార్ల సమక్షంలో ఉంటుందని వెల్లడించారు.

## అల్యూమినియం ప్యానళ్ల చోరీ.. ఐదుగురు అరెస్టు




**పుల్కల్, ఆగస్టు19(జనంసాక్షి):** నిర్మాణంలో ఉన్న తెలంగాణ ఇంటిగ్రేటెడ్ స్కూల్ వద్ద అల్యూమినియం ప్యానళ్లను చోరీ చేసిన కేసులో ఐదుగురు నిందితులను పుల్కల్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి చోరీకి గురైన 45 అల్యూమినియం ప్యానళ్లు, చోరీకి ఉపయోగించిన వాహనాలు, ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం బస్వాపూర్ గ్రామ శివారులో నిర్మాణంలో ఉన్న తెలంగాణ ఇంటిగ్రేటెడ్ స్కూల్ వద్ద ఈ నెల 9న రాత్రి 45 అల్యూమినియం ప్యానళ్లు చోరీకి గురయ్యాయి.వాటి విలువ సుమారు రూ.85 వేలు ఉంటుందని ఫిర్యాదు దారు జగదీష్‌వర్మ తెలిపారు.జగదీష్ వర్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పుల్కల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరాలను పరిశీలించగా,చోరీ చేసిన సొత్తుతో ట్రాలీ వాహనం సంగారెడ్డి వైపు వెళ్తున్నట్లు గుర్తించారు. టోల్ రుసుమును ఫోన్‌పే ద్వారా చెల్లించిన వివరాల ఆధారంగా నిందితుల కదలికలను పోలీసులు గుర్తించారు. నిందితుల నుంచి 45 అల్యూమినియం ప్యానళ్లు, మహీంద్రా సుప్రో ట్రక్, హోండా యాక్టివా, మొబైల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు జోగిపేట సీఐ డి.అనిల్‌కుమార్, పుల్కల్ ఎస్సై ఎన్ విశ్వజన్ తెలిపారు.

## విద్యార్థిని ఆత్మహత్యాయత్నంపై సమగ్ర విచారణ జరపాలి



**బెజ్జంకి,ఆగస్టు 19(జనంసాక్షి):** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న మాంకాళి వేదాక్షి భవనం పై నుంచి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం విచారకరమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొనగం రాజేశం గౌడ్ అన్నారు.ఈ ఘటనపై జిల్లా కలెక్టర్,విద్యాశాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పాఠశాలలో అసలు ఏం జరిగిందనే విషయంపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని వేదాక్షికి మెరుగైన వైద్యం అందించాలని వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరించాలని రాజేశం గౌడ్ కోరారు. పాఠశాలల్లో విద్యార్థినుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన అన్నారు.

## మహిళ కడుపులో నుండి దాదాపు 3కిలోల కనితి తొలగింపు...



**పెద్ద శంకరంపేట, ఆగస్టు 19 (జనంసాక్షి):** కడుపునొప్పితో బాధపడుతున్న మహిళ కడుపులో నుండి దాదాపు మూడు కిలోల కనితి ఆపరేషన్ చేసి తొలగించినట్లు పెద్ద శంకరంపేటలోని పద్మాలయ ఆసుపత్రి వైద్యులు రజిని శ్రీనివాస్‌లు బుధవారం తెలిపారు.. పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మూసాపేట గ్రామానికి చెందిన సాయమ్మ (40) గత ఆరు మాసాలుగా కడుపు నొప్పితో బాధపడుతుందని పేర్కొన్నారు. దీంతో ఆమె పెద్ద శంకరంపేటలోని పద్మాలయ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరిందన్నారు. సాయమ్మను వైద్యులు స్కానింగ్ చేసి పరిశీలించడంతో కడుపులో కనితి ఉందని గుర్తించారు. దీంతో ప్రముఖ వైద్యులు సర్జన్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆపరేషన్ చేసి మహిళ కడుపులో నుంచి దాదాపు 3 కిలోల కనితి తొలగించినట్లు వివరించారు. ఈ ఆపరేషన్‌లో పద్మాలయ హాస్పిటల్ వైద్యులు రజిని శ్రీనివాస్ పాల్గొన్నారు.

## న్యాల్‌కల్‌లో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుక



**న్యాల్‌కల్, ఆగస్టు19 (జనంసాక్షి):** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఫోటో గ్రాఫర్, కళాకారుడు, భౌతిక శాస్త్రవేత్త లూయిస్ డాగ్యురే జన్మదినం, ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల ఫోటో, వీడియోగ్రఫీ సంఘాల ఆధ్వర్యంలో వేడుకను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు ఎం. శ్రీపతి, ఉపాధ్యక్షుడు వీరారెడ్డి, కార్యదర్శి సందీప్, నందకుమార్, సంఘం శ్రేణులు శ్రీనివాస్, వీరు, రియాజ్, శ్రీకాంత్, రమేష్, సంజీవ్, ప్రితీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలకు ఆరోగ్య పరిరక్షణ ఎంతో ముఖ్యం

- వైస్ చైర్మన్ చిట్టిబాబు

**జోగిపేట, ఆగస్టు 19(జనంసాక్షి):** ఆడపిల్లల ఆరోగ్యంపరిరక్షణ ఎంతో ముఖ్యమని ఎదిగే పిల్లలు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆందోలు జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల చిట్టిబాబు అన్నారు. అందోల్ లోని కస్తూర్బా అందోల్ వట్టపల్లిగురుకుల పాఠశాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా శక్తి బేటి బచావో బేటి పడావో అనే కార్యక్రమాన్ని శిశు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.
ఇందులో ఆయన మాట్లాడుతూ ప్రతి ఆడపిల్ల చదువుకుని సమాజంలో ముందడుగు వేయాలని సూచించారు. ఆరోగ్య రక్షణతో పాటు చదువు కూడా ఎంతో ముఖ్యమని సూచించారు. ఇందులో అందోల్ తహసిల్దార్ మధుకర్ రెడ్డి, కమిషనర్ తిరుపతి, ఎస్సై దుర్గయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి పల్లవి మేడం సిడిపిఓ, టీచర్‌లు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

- బీరంగూడ సాయికృపా కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- అసంపూర్తి కల్వర్టు పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం..



**అమీన్పూర్, ఆగస్టు 19(జనంసాక్షి):** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలోనే తెలుసుకొని, వాటికి శాశ్వత పరిష్కారం చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ సాయికృపా కాలనీలో బుధవారం ఉదయం ఎమ్మెల్యే అధికారులు స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలతో నేరుగా సమావేశమై, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించారు. కాలనీలో నిర్మాణంలో ఉన్న కల్వర్టు పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఎమ్మెల్యేకు వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కల్వర్టు నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పెరుగుతున్న జనాభా, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని కాలనీలో నూతన సీసీ రోడ్లు, యూజీడీ వ్యవస్థల నిర్మాణానికి సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కాలనీలో చేపట్టిన కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలని, స్థానిక సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. ఈ పర్యటనలో అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్ మల్లేష్, సీనియర్ నాయకులు జగదీష్, గోపాల్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు హెల్త్ కార్డుల పంపిణీ



**సంగారెడ్డి, ఆగస్టు 19(జనంసాక్షి):** జిల్లా కోర్టు ఆవరణలోని జిల్లా బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదులకు హెల్త్‌కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. సంజీవరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బార్ అసోసియేషన్ ఈసీ కమిటీ ద్వారా సీనియర్, జూనియర్ న్యాయవాదులతో పాటు మహిళా న్యాయవాదులకు హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. న్యాయవాదుల ఆరోగ్య భద్రతకు హెల్త్ కార్డులు ఎంతగానో ఉపయోగపడతాయని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ధారిపల్లి అశోక్, ఉపాధ్యక్షురాలు మంజులా రెడ్డి, జాయింట్ సెక్రటరీ పి. సురేందర్, ఈసీ సభ్యులు సి. ఏరిల్ రెడ్డి, అంబదాసు, కె.అరుణ కుమారి, ఎరుబోతు సురేందర్, శ్రీనివాసు గౌడ్, నందు కుమార్, నర్సింలు, సందీప్ సీనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

## కుటుకనూరులో ఘనంగా దేవతామూర్తుల ప్రతిష్ఠాపన

**అయిజ, ఆగష్టు19(జనంసాక్షి):** అలంపూర్ నియోజకవర్గం అయిజ మండలం కుటుకనూరు గ్రామంలో శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయ కమిటీ, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయ, వినాయక, శివపార్వతి దేవి, నందీశ్వర, నవగ్రహ, నాగదేవత, ధ్వజ స్తంభ, మరకత లింగం ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ శ్రీ చల్లా వెంకట్రామిరెడ్డి, అలంపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ విజయుడు హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

అనంతరం స్వామివారిని, దేవతామూర్తులను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డికి, ఎమ్మెల్యే విజయుడుకి శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో ప్గొన్నారు.

## దౌలాపూర్‌లో మద్యం అమ్మకాలు బంద్



**జగదేవ్ పూర్, ఆగస్టు 19(జనంసాక్షి):** జగదేవ్‌పూర్ మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామంలో మద్యం అమ్మకాలను నిషేధిస్తున్నట్లు బుధవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన గ్రామసభలో తీర్మానించుకున్నారు. మద్యం మహమ్మారి కారణంగా యువకులు తాగుడుకు బానిసై కుటుంబాలను ఆగాధం చేస్తున్నారని పేర్కొంటూ గ్రామంలో మద్యం అమ్మకాలను నిషేధించారు. అదేవిధంగా అమ్మిన వారి స్థలంలో మద్యం తాగుతూ పట్టుబడితే 10000 రూపాయల జరిమానాగా విధించబడుతుంది. అంతేకాకుండా ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడిన వారికి విద్యుత్ కనెక్షన్ వాటర్ కనెక్షన్ రేషన్ బియ్యం నిలిపివేయబడుతుందని గ్రామ సభలో గ్రామస్తులు తీర్మానించుకున్నారు. అనంతరం గ్రామస్తులతో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ కుకునూరు కృష్ణ, ఉపసర్పంచ్ రామచంద్రం, కార్యదర్శి ఐలయ్య ఏఎస్ఐ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హిందూపూర్‌లో అక్రమ మద్యం పట్టివేత

**కృష్ణ, ఆగస్టు 19(జనంసాక్షి):** కృష్ణ మండలం హిందూపూర్ గ్రామం కిరాణా షాప్‌లో కె.మారెప్ప అక్రమంగా మద్యం అమ్ముతుండడంతో పోలీసులు దాడి చేసి 10 కేఎఫ్ బీర్లు, 9 డికె క్వాటర్, పట్టుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నవిద్ తెలిపారు. ఈ దాడులలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరెడ్డి భరత్, సుచేంద్రచారి, కానిస్టేబుల్ భరత్, తదితరులు, పాల్గొన్నారు.

## వీరాపూర్‌లో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం



**బెజ్జంకి, ఆగస్టు 19(జనంసాక్షి):** మండలంలోని వీరాపూర్ గ్రామంలో బుధవారం సురక్షా తిరంగా కార్యక్రమంలో భాగంగా ఎస్ఐ తోట తిరుపతి ఆధ్వర్యంలో ప్రజలకు పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు,మైనర్ డ్రైవింగ్,మూఢనమ్మకాలు తదితర అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు.ఆన్‌లైన్‌లో అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్,మెసేజ్‌లు,లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ తోట తిరుపతి సూచించారు.సైబర్ మోసాలకు గురికాకుండా వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, ఓటీపీ వంటి వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని తెలిపారు. అదేవిధంగా మైనర్లు వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు, చట్టపరమైన చర్యలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలుముల సతీష్, ఉప సర్పంచ్ అన్నలత తిరుపతిరెడ్డి, వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు, యువకులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసును చేదించిన పోలీసులు



**అయిజ, ఆగష్టు 19 (జనంసాక్షి):** అయిజలోని రెడ్డి ఇంజనీరింగ్ వెల్డింగ్ వర్క్స్ షాపు యందు సోమవారం అర్ధరాత్రి సమయంలో షాప్ వెనక నుండి గుర్తుతెలియని దొంగ వచ్చి రోటవేటర్ బాక్సులు దొంగతనం చేసినట్లు షాప్ యజమాని ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి పట్టణ ఎస్ఐ దర్యాప్తు చేపట్టారు. బుధవారం రోజు ఉత్తనూరు చౌరస్తా వద్ద వాహనాలు తనిఖీలలో భాగంగా ఒక కారును ఆపి తనిఖీ చేయగా 18 రోటవేటర్ బాక్సులు ఉండగా దొంగతనం చేసిన వ్యక్తి షేక్ ఖాజావలి ని పట్టుకుని బాక్సులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై గురుస్వామి తెలిపారు. దొంగతనం చేసిన షేక్ ఖాజావలిని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

## భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ బ్యూరో, ఆగస్టు 19(జనంసాక్షి):** ట్రిపుల్‌ఆర్ భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో సమావేశ హాల్లో రింగ్ రోడ్డు కు సంబంధించి ట్రిపుల్ ఆర్ భూ సేకరణ ప్రక్రియపై నేషనల్ హైవేస్, రైల్వే, రెవిన్యూ ఆర్డీవోలు, తాసిల్దార్లతో కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ట్రిపుల్ ఆర్ నియోజకవర్గం వారీగా భూ సేకరణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అవార్డు పాసైన భూముల వివరాలను భూమి రాసి పోర్టల్ లో నమోదు చేయాలని, రైతులకు పేమెంట్ జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు భూసేకరణ ప్రక్రియను ఆలస్యం చేయకుండా పూర్తిచేయడం ద్వారా రింగ్‌రోడ్ నిర్మాణ పనులు త్వరగా పూర్తవుతాయని, తెలిపారు. రైల్వే డబ్లింగ్ వర్క్ మేడ్చల్ టు ముద్దేడ్ వివరాల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ రామకృష్ణ, తూప్రాన్ బావయ్య, నేషనల్ హైవేస్ మేనేజర్ రాహుల్, రైల్వే ఎస్సీ డి.ధర్మారావు, రాకేష్ సంబంధిత తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రె సిద్దయ్య దశదిన కర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి

- సిద్దయ్య చిత్రపటానికి పూలమాలతో నివాళులు



**చేర్యాల, ఆగస్టు 19(జనంసాక్షి):** చేర్యాల మాజీ ఎమ్మెల్యే గొర్రె సిద్దయ్య దశదిన కార్యక్రమం బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనగామ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి హాజరై గొర్రె సిద్దయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గొర్రె సిద్దయ్య ప్రజా సేవను కొనియాడారు. చేర్యాల ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. సిద్దయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**మిడ్జిల్, ఆగస్టు 19(జనంసాక్షి):** మండలంలోని మల్లాపూర్ గ్రామంలో SC డిపార్ట్మెంట్ చైర్మన్ రాసమళ్ళ చెన్నయ్య ఆధ్వర్యంలో ఎస్సీ డిపార్ట్మెంట్ గ్రామ కమిటీ నీ నిర్వహించి ఏకగ్రీవంగా చైర్మన్ గా దాసరి బంగారు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వారితోపాటు 10మందిని కమిటీ లోకి తీసుకోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ కమిటీలను ఎన్నుకొని పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తూ మరోసారి అధికారం లోకి తీసుకరావడం తో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందేటట్లు పనిచేయడం లక్ష్యంగా పనిచేస్తున్నామని మండల అధ్యక్షుడు చెన్నయ్ అన్నారు. కార్యక్రమంలో చెన్నైతో పాటు కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముడుమాల్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**కృష్ణ, ఆగస్టు 19 (జనంసాక్షి):** కృష్ణ మండలం ముడుమాల్ గ్రామంలో బుధవారం అధికారులు, అఖిలపక్ష నాయకులు ఆధ్వర్యంలో స్మార్ట్ కార్డు రేషన్ కార్డు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాలరాజు సర్పంచ్, ఉప సర్పంచ్ జీ రంగమ్మ, పంచాయతీ కార్యదర్శి రాజు, జిపిఓ సునీత, టి నర్సింహులు, డీలర్ భారతి, కే తమప్ప, జి వెంకటేష్, వి బిమ్ శంకర్, దండు రాఘవేంద్ర, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### క్రాప్ లోన్ రెన్యూవల్‌పై


## రైతుకు బ్యాంకు సిబ్బంది చీవాట్లు..!




**కోహిర్, ఆగస్టు 19 (జనంసాక్షి):** కోహిర్ మండలంలోని కవేలి చౌరస్తా వద్ద ఉన్న కెనరా బ్యాంకులో క్రాప్ లోన్ రెన్యూవల్ విషయమై ఫీల్డ్ ఆఫీసర్‌తో మాట్లాడుతున్న ఓ రైతుతో బ్యాంకు సిబ్బంది దురుసుగా మాట్లాడారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బుధవారం క్రాప్ లోన్ రెన్యూవల్ కోసం బ్యాంకుకు వెళ్లిన రైతు తన వ్యవసాయ రుణానికి సంబంధించిన వివరాలను ఫీల్డ్ ఆఫీసర్‌ను అడిగి తెలుసుకుంటుండగా, అక్కడి సిబ్బంది చులకనగా, దురుసుగా మాట్లాడారని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులతో మర్యాదగా వ్యవహరించాల్సిన బ్యాంకు సిబ్బంది ఈ విధంగా ప్రవర్తించడం సరికాదని ఆయన అన్నారు. క్రాప్ లోన్ల రెన్యూవల్ కోసం వచ్చే రైతులకు స్పష్టమైన సమా చారం అందించడంతో పాటు, వారి సమస్యలను పరిష్కరించేలా బ్యాంకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌పై రాజకీయ దుమారం

**కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగించాలి: కొత్తకాపు గోవర్ధన్ రెడ్డి**



**కోహిర్, ఆగస్టు 19(జనంసాక్షి):** పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎలాంటి ఆటం కాలు లేకుండా కొనసాగించాలని బీఆర్ఎస్ నాయకుడు కొత్తకాపు గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. 2014లో ప్రారంభమైన ఈ పథకాల ద్వారా రాష్ట్రంలోని పేద కుటుంబాలకు తమ ఆడబిడ్డల వివాహ సమయంలో ఆర్థిక సహాయం అందుతూ వచ్చిం దన్నారు. ఈ పథకాలు ఎంతోమంది పేద కుటుంబాలకు అండగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రస్తుతం పథకాల భవిష్యత్తుపై నెలకొన్న పరిణామాలతో పేద కుటుంబాల్లో ఆందోళన నెలకొందన్నారు. పథకాలకు సంబంధించిన కొన్ని ప్రభుత్వ ఉత్తర్వుల అమలుపై తెలంగాణ హైకోర్టు మధ్యంతర స్టే విధించిన నేపథ్యంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. పథకం ఎవరు ప్రారంభించారు అనేది కాదు.. పేదింటి ఆడబిడ్డకు ఆర్థిక సహాయం అందుతుందా లేదా? అనేదే ముఖ్యమని గోవర్ధన్ రెడ్డి అన్నారు. సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా కొనసాగించి అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద ప్రజల కుటుంబాలకు ఎంతో ఉపయోగపడ్డాయని, వాటి ద్వారా లబ్ధి పొందిన ప్రజల్లో ఇప్పటికీ ఆయనపై అభిమానం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారినా.. పథకాల పేర్లు మారినా.. పేదలకు అందాల్సిన సంక్షేమం మాత్రం ఆగకూడదని కొత్తకాపు గోవర్ధన్ రెడ్డి అన్నారు.

### మహిళా భవనాల నిర్మాణానికి భూమిపూజ



**నంగునూరు, ఆగస్టు 19(జనంసాక్షి):** నంగునూరు మండలం మైసంపల్లి, తిమ్మాయిపల్లి మధిర గ్రామం భాషయి గూడెం గ్రామాల్లో మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి పథకం లో సాంక్షన్ అయిన 10 లక్షల రూపాయల నిధులతో నిర్మించబోయే మహిళా భవనాల నిర్మాణానికి బుధవారం రోజు స్థానిక సర్పంచులు సోమిరెడ్డి నరేష్ రెడ్డి,చేర్యాల రాజు లు గ్రామస్తుల సమక్షంలో భూమి పూజ చేయడం జరిగింది. అనంతరం సర్పంచులు మాట్లాడుతూ మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు సహకారంతో మహిళా సంఘాల అభివృద్ధికి, మహిళల పురోగతికి, గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో, పి ఆర్ ఏఈ సతీష్, ఉప సర్పంచ్లు , సెక్రటరీలు , వార్డ్ మెంబెర్స్, వివో లీడర్స్, పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

### అత్నూర్‌లో

### ఇంటింటికి ఆరు మొక్కల అందజేత

- పచ్చదనం, పర్యావరణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



**న్యాల్‌కల్, ఆగస్టు 19 (జనంసాక్షి):** గ్రామంలో పారిశుద్ధ్యం, పచ్చదనం, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మండలంలోని అత్నూర్ గ్రామ సర్పంచ్ అర్చన పాటిల్ పిలుపునిచ్చారు. బుధవారం గ్రామంలో "ఇంటింటికి ఆరు మొక్కల పంపిణీ" కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి ఆరు మొక్కల చొప్పున పంపిణీ చేశారు. పంపిణీ చేసిన మొక్కలను పాడు చేయకుండా మొక్కలను నాటి సంర క్షించుకోవాలని సర్పంచ్ సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు యాదవ రావు పాటిల్, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### వర్షాభావ పరిస్థితులపై రైతులకు అవగాహన

- మండల వ్యవసాయ అధికారిని శ్రీదేవి



**రేగోడు,ఆగస్టు19(జనంసాక్షి):** మెదక్ జిల్లా రేగోడు మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామంలో బుధవారం మండల వ్యవసాయ అదికారిని శ్రీదేవి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎల్నినో ప్రభావం వలన రాబోయే సెప్టెంబర్, అక్టోబర్ మాసా లలో వర్షపాతం ఉండకపోవచ్చని, వరి పంట సాగును తగ్గించి ఆరుతడి పంటలు అయి నటువంటి మినుము, పెసర, కంది, సజ్జ, నువ్వులు, రాగి తదితర పంటలు సాగు చ లని సూచించారు. ఆరుతడి పంటల వలన నేల ఆరోగ్యం మెరు గవుతుందని,పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సురేందర్, వ్యవసాయ విస్త రణ అధికారిని భూలక్ష్మి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### పండుగ సాయన్న జయంతికి అధికారిక గుర్తింపు

- ముదిరాజ్ సమాజ ఆత్మగౌరవానికి దక్కిన గౌరవం
- అక్కరవేని పోచయ్య ముదిరాజ్



**బెజ్జంకి,ఆగస్టు 19,(జనంసాక్షి):** ముదిరాజ్ జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన పండుగ సాయన్న జయంతిని ప్రతి సంవత్సరం అక్టోబర్ 22న అధికారి కంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించడం పై బెజ్జంకి మండల ముదిరాజుల సంఘం అధ్యక్షులు అక్కరవేని పోచయ్య ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయం పండుగ సాయన్నకు మాత్రమే కాకుండా ముదిరాజ్ సమాజ ఐక్యత, ఆత్మగౌరవానికి దక్కిన గౌరవమని అన్నారు. పండుగ సాయన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు సమాజ అభ్యున్నతికి ఐక్యం గా కృషి చేస్తామని పోచయ్య ముదిరాజ్ తెలిపారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి
- మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి
- చొప్పరి రవికుమార్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి



**నంగునూరు, ఆగస్టు 19(జనంసాక్షి):** గ్రామపంచాయతీ కార్మికులకు ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవి కుమార్ డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయడంతో పాటు కనీస వేతనంగా నెలకు రూ. 26 వేల చెల్లించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. బుధవారం నంగునూర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామపంచా యతీ కార్మికుల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాకముందు గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న సమయంలో వారి దీక్షా శిబిరాలను సందర్శించి, ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో గ్రామపంచా యతీ యూనియన్ జిల్లా కోశాధికారి చిట్యాల కనకయ్య, మండల అధ్యక్షులు పిల్లి రవీందర్, నాయకులు కనకయ్య, లక్ష్మణ్, కనకవ్వ, లక్ష్మితో పాటు పలువురు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

### బెజ్జంకి పీఏసీఎస్‌లో

## నూతన పాలకవర్గ సమావేశం

- ఐదు ఎకరాల్లో సోలార్ ప్లాంట్,ఎఫ్‌పీవో ఏర్పాటుపై చర్చ



**బెజ్జంకి,ఆగస్టు 19,(జనం సాక్షి):** బెజ్జంకి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన పాలకవర్గ సమావేశం బుధవారం చైర్మన్ ఒగ్గు దామోదర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలో రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఐదు ఎకరాల విస్తీర్ణంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు,ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ (ఎఫ్‌పీవో) నిర్వహణ తదితర అంశాలపై పాలకవర్గ సభ్యులు చర్చించారు.రైతులకు మరింత ప్రయోజనం చేకూరేలా పీఏసీఎస్ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమా లు, భవిష్యత్ కార్యాచరణపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ సీఈవో వాసు,డైరెక్టర్లు బైర రాజేందర్,కుక్కల రాములు,మాశం శంకర్,నూనె రాజేందర్,కట్ట స్వరూప,అడుకని నరసింగం తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 19న ఓటర్ ఫైనల్ జాబితా విడుదల

- సెప్టెంబర్ 17లోపు అభ్యంతరాల స్వీకరణ
- గ్రామ పంచాయతీల్లో డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ జాబితా ఏర్పాటు



**న్యాల్‌కల్, ఆగస్టు 19(జనంసాక్షి):** జిల్లా ఎన్నికల అధికారుల ఆదేశం మేరకు, స్థానిక ఎన్నికల నిర్వహణాధికారులు బుధ వారం మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా లిస్టును నమోదు చేశారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బిఎల్ఓలు, బిఎల్ఎలు, గ్రామ సర్పంచులు.. "డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ జాబితా"ను నోటీస్ ప్రకటన విడుదల ద్వారా గ్రామస్తులకు సమాచారం అందేలా నోటీస్ ప్రకటనను పంచాయతీ కార్యాలయానికి అతికించారు. 2002 ఓటరు జాబితాలో ఒక పేరు, 2026లోని ఓటరు జాబితాలో మరో పేరు, తదితర అభ్యంతరాలు ఉంటే ఓటర్లు నేరుగా.. మండల ఎన్నికల అధికారికి, గ్రామ పంచాయతీ కార్యాలయానికి వచ్చి నేరుగా నివృత్తి చేసుకోవాలని మండల ఎన్నికల అధికారులు ఓటర్లకు సూచించారు. అక్టోబర్ 19న ఓటరు తుది (ఫైనల్) జాబితా విడుదల కానుంగని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు, బిఎల్వో లు, బిఎల్ఎలు, అంగన్వాడీలు, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులకు 'మాతృదేవోభవ' కానుక

- 130 మందికి ఉచితంగా ప్రొటీన్ కిట్ల పంపిణీ



**నర్సాపూర్, ఆగస్టు 19(జనంసాక్షి):** పట్టణ ప్రాంతంలోని గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో 'మాతృదేవోభవ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రాంతానికి చెందిన 130 మంది గర్భిణీ స్త్రీలకు ఉచితంగా ప్రోటీన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు అవసరమైన పోషకాహారాన్ని అందించడం ద్వారా తల్లి, ఆరోగ్యానికి తోడ్పడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని కొన సాగిస్తున్నట్లు ఆవుల రాజిరెడ్డి తెలిపారు. ప్రతి తల్లి ఆరోగ్యంగా ఉండటం, ప్రతి బిడ్డ ఆరోగ్యంగా జన్మించడం సమాజం మొత్తం బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీరాజు యాదవ్, పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశం, నాయకులు శ్రీధర్ గుప్తా, ఇలియాస్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత




**తూప్రాన్, ఆగస్టు 19(జనంసాక్షి):** తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సాపూర్ రోడ్డులో వెంకటాపూర్ శివారు వద్ద అనుమానాస్పదంగా ఉన్న ఒక వాహనాన్ని పోలీసులు తనిఖీ చేయగా, అందులో పీడీఎస్ బియ్యం వాహనాన్ని పట్టుకున్నట్లు తూప్రాన్ ఎస్సై గంగరాజు తెలిపారు. వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించి, సివిల్ సప్లై అధికారులకు సమాచారం అందించినట్లు చెప్పారు. సివిల్ సప్లై అధికారులు నిర్వహించిన పంచ నామా ప్రకారం వాహనంలో సుమారు 49 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ఉన్నట్లు నిర్ధారించారు. అధికారుల పంచనామా మేరకు సంబంధిత ముగ్గు రు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు శివంపేట మండలం రత్నపూర్ తాండకు చెందిన వాహన డ్రైవర్ అరుణ్ ,చిన్న, మధు, ముగ్గురి పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## పైతర గ్రామంలో ఉచితంగా జనరల్ రక్త పరీక్షలు

- ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- గ్రామ సర్పంచ్ యాబన్న గారి రవితేజ రెడ్డి




**కొల్చారం, ఆగస్టు19(జనంసాక్షి):** మండలంలోని పైతర గ్రామంలో గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా సర్పంచ్ యబన్నగారి రవితేజ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత జనరల్ రక్త పరీక్షలు నిర్వహించారు. మెదక్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఐసీటీసీ కౌన్సిలర్ గోపి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు రక్త పరీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఐసీటీసీ కౌన్సిలర్ గోపి మాట్లాడుతూ హెచ్ఐవీతో పాటు వివిధ ఆరోగ్య సమస్యలపై ప్రజలకు అవ గాహన కల్పించారు. దగ్గు, జలుబు, జ్వరం తదితర ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు. అవసరమైన రక్త పరీక్షలు, మందులను సకాలంలో తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చున్నారు. కార్యక్ర మంలో ఫెసిలిటేషన్ కోఆర్డినేటర్ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జగ్గన్న అంటే నేనున్నా.. ఆపదలో ఉన్నవారికి అండగా జగ్గారెడ్డి

- ఆపదలో ఉన్నవారికి అండగా జగ్గారెడ్డి





**సంగారెడ్డి, ఆగస్టు 19 (జనంసాక్షి):** ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. రైలు ప్రమాదంలో కాలు విరిగిపోయి వైద్య చికిత్సకు ఇబ్బందులు పడుతున్న మహమ్మద్ సలీంకు తన సొంత నిధులతో చికిత్స చేయించేందుకు ముందుకొచ్చారు. నర్సాపూర్ పట్టణంలోని సునీత రెడ్డి కాలనీకి చెందిన సలీం ప్రమాదంలో కాలు విరగడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వైద్య చికిత్స కోసం ఎవరిని సంప్రదించాలో తెలియక సంగారెడ్డి ఐబీ వద్ద ఆందోళనగా కూర్చున్న సలీంను జగ్గారెడ్డి పలకరించి, పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

సలీం ఇబ్బందులను తెలుసుకున్న వెంటనే స్పందించిన జగ్గారెడ్డి, చికిత్సకు అయ్యే మొత్తం ఖర్చును తానే భరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం డాక్టర్ వికాస్‌ను పిలిపించి సలీంకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా చికిత్స చేయాలని స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా ఆపదలో ఉన్నవారికి వ్యక్తిగతంగా సహాయం చేస్తూ జగ్గారెడ్డి ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారని స్థానికులు పేర్కొన్నారు. సమస్యను చెప్పుకునే పరిస్థితి కూడా లేని బాధితులను గుర్తించి వారికి అండగా నిలవడం ఆయన సేవా తత్వానికి నిదర్శనమన్నారు. "మెరుగైన చికిత్స అందించే బాధ్యత నాది.. ఖర్చు కూడా నాదే" అంటూ సలీంకు భరోసా కల్పించడం ఆయనలోని మానవత్వాన్ని చాటిచెప్పిందని స్థానికులు ప్రశంసించారు. కష్టాల్లో ఉన్నవారికి చేయూతనిస్తూ "జగ్గన్న అంటే నేనున్నా" అనే భరోసా కల్పిస్తున్నారని కొనియాడారు.

## దళిత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్లాలి

- ఐడిజెఎన్, ఓఎస్డి చైర్మన్ మల్లేపల్లి లక్ష్మయ్య

**సిద్దిపేట బ్యూరో, ఆగస్టు 19(జనంసాక్షి) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళిత సమస్యలను పూర్తిగా విస్మరించాయని, ప్రజా ప్రతినిధులు సైతం వాటి గురించి మాట్లాడే పరిస్థితి లేదని ఐడిజెఎన్ చైర్మెన్, బుద్ధవనం ఓఎస్డి మల్లేపల్లి లక్ష్మయ్య అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని టూరిజం ప్లాజా హోటల్ లో ఐడిజెఎన్ రాష్ట్ర సమావేశంలో మల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడారు. దళిత సమస్యలపై జర్నలిస్టు గా ముందు మీరు స్పందించి ప్రతి సమస్యపై పూర్తి వివరాలతో నివేదిక తయారు చేసి ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులకు నివేదించాలని అన్నారు. 2013 నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దళితులు తమ భూములను కోల్పోతున్నారని అన్నారు. వీటిపై ఏ ప్రభుత్వ కార్యాలయాలలో వివరాలు లేవని అన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో శ్మశాన వాటిక, క్రీడా మైదానం, డంపింగ్ యార్డ్, పల్లె ప్రకృతి వనం, పరిశ్రమలు, పాఠశాలలు ఇలా ఏ ప్రజా పయోగ కార్యక్రమానికి అయిన దళితుల భూముల ను బలవంతంగా తీసుకొని కార్యక్రమాలు చేస్తున్నా రని అన్నారు. వీటిపై ఎన్ని పిర్యాదులు వచ్చిన అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించడం లేదు. అలాగే ప్రభుత్వం ప్రజా అవసరాల నిమిత్తం తీసుకున్న భూములకు నష్ట పరిహారం ఇవ్వడంలో కూడా తగినంత అందడం లేదన్నారు. ఇలాంటి సమస్యలపై ప్రతి దళిత జర్నలిస్టు స్పందించి గ్రామీణస్థాయిలో వివరాలు సేకరించాలని అన్నా రు. ఇందు కోసం ఐడిజెఎన్ బృందం మండలాల వారిగా పనిచేసి వివరాలు సేకరించాలని సూచిం చారు. ఇప్పటికే కేంద్రంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు దళిత సంక్షేమ పథకాలను తుంగలో తొక్కాయని అన్నారు. క్షేత్ర స్థాయిలో నివేదికలతో ప్రభుత్వం ముందుకు వెళ్లాలని అన్నారు. ఇందు కోసం ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసి పనిచేయాలని అన్నారు. అలాగే దేశ వ్యాప్తంగా మీడియాలో ప్రత్యేక నెట్



వర్క్ ను ఏర్పాటు చేస్తున్నామని, అందుకు ప్రతి ఒక్కరు సహకరించి పని చేయాలని కోరారు. రాష్ట్రా ల మధ్య మీడియా తో సమన్వయం చేస్తున్నామని, ఇందులో ఐడిజెఎన్ పనిచేస్తుందని అన్నారు. జిల్లాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసి నెట్ వర్క్ ఏర్పాటుచేయాలని అన్నారు. ఈ సమా వేశంలో ఐడిజెఎన్ కో ఆర్డినేటర్ లక్ష్మి నారా యణ, రాష్ట్ర కన్వీనర్ మంద జనార్ధన్, రాష్ట్ర కో – కన్వీనర్ ఎడ్ల సంజీవ్, ఆయా జిల్లాల ఇంచార్జీలు రాజలింగం, సాయిరాజ్, వెంకట్ నవజీవన్, తది తరులు పాల్గొన్నారు.

## బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంఘాల జిల్లా ఉపాధ్యక్షులుగా డా.వేల్పుల శంకర్

- సిద్దిపేట జిల్లా నూతన బాడీ ఎన్నిక



**సిద్దిపేట, ఆగస్టు 19(జనంసాక్షి):** తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రం నేతృత్వంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల నూతన కమిటీ ఎన్నిక జరిగింది. సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులుగా కోహెడ మండల కేంద్రానికి చెందిన డా.వేల్పుల శంకర్ ఎన్నికయినట్లు ఆయన తెలిపారు. అణగారిన వర్గాలు, కులాలు వేరైనా ఎదుర్కొనే సామాజిక, ఆర్థిక సమస్యలు మాత్రం అనేకమని శంకర్ అన్నారు. అభి వృద్ధి, విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం, సమాన అవకాశా ల కోసం అందరూ ఐక్యతతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని శంకర్ అన్నారు.

నా ఎన్నికకు సంహరించిన అందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలు పరస్పర సహకారం, ఐక్యతతో ముందుకు వెళ్లాలని స్థానిక సంస్థల్లో ప్రజల సమస్యలను బలంగా వినిపించడానికి సమర్థవంతమైన నాయకత్వం అవసరమని ఆయన అన్నారు. రిజర్వేషన్ ఉన్న స్థానాల్లో అర్హత కలిగిన అభ్యర్థులకు అవకాశం కల్పించడంతో పాటు, జనరల్ స్థానా ల్లో కూడా అర్హత ఉన్న బీసీ అభ్యర్థులు ధైర్యంగా పోటీ చేయా లని శంకర్ అన్నారు.

## 4L మైనర్ కలువతో తీరనున్న రైతుల సాగునీటి కష్టాలు



**ఖిల్లా ఘనపురం, 19 ఆగస్టు (జనంసాక్షి):** మండల పరిధిలోని సాల్కేలాపూర్ శివారు 4L మైనర్ కాలువతో తీరనున్న గౌరారం, సల్కేలాపూర్ రైతుల కష్టాలు రైతుల చిరకాల సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు ముందుకు సాగుతున్నాయి, వివరాలకు వెళితే 4L మైనర్ కాలువ పనులు నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని గౌరారం, సాల్కేలాపూర్ గ్రామాల మధ్య ఉన్న రైతుల అభ్యర్థన మేరకు, ఆయా గ్రామాల శివారులోని 4L మైనర్ కాలువ తవ్వకం పనులు బుధవారం ఘనంగా ప్రారంభ మయ్యాయి. స్థానిక రైతులు , నాయకుల ఆధ్వర్యంలో జె.సి.బి దగ్గర రైతులు కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ పనులకు శ్రీకారం చుట్టారు. ఎన్నో ఏళ్లుగా సాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న రైతుల ఎదురుచూపులకు నేడు తెరపడింది. ఈ 4L కాలువ పనులు సాకారమవడం వెనుక డి.సి.సి ఉపాధ్యక్షులు టి. సాయి చరణ్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. రైతుల పట్ల ఆయనకు ఉన్న అంకిత భావం, నిరంతర కృషితోనే తమ సాగునీటి కష్టాలు తీరుతున్నాయని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక శాసనసభ్యులు మేఘారెడ్డి మరియు నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు కుచుకుల్ల రాజేష్ రెడ్డిల సహకారంతో ఈ ప్రాజెక్ట్ పనులను సాధించడంలో సాయి చరణ్ రెడ్డి ఎంతగానో కృషి చేశారని రైతులు కొనియాడారు.



తమ ప్రాంత రైతాంగం కోసం పాటుపడుతున్న సాయి చరణ్ రెడ్డి కి తాము ఎప్పటికీ రుణపడి ఉంటామని ఈ సందర్భంగా గౌరారం, సాల్కేలాపూర్ ఇరు గ్రామాల రైతులు తెలిపారు. కార్యక్రమంలో ఖిల్లా ఘనపూర్, పెద్దమందడి ఎ.ఎం.సి డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో కోతుల బెడద నియంత్రణపై పటిష్ట చర్యలు

- స్థానిక శాసనసభ్యుల, ప్రజా ప్రతినిధుల సహకారంతో ముందుకు పోవాలి
- మెదక్, నర్సాపూర్, తూప్రాన్ మున్సిపల్ కమిషనర్స్, అటవీ,జిల్లా పంచాయతీ శాఖ
- సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ వెల్లడి





**మెదక్ బ్యూరో, ఆగస్టు 19(జనంసాక్షి):** జిల్లాలో కోతుల బెడద నివారించడానికి స్థానిక శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో వేగవంతమైన కార్యాచరణతో ముందుకు కదరాలని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ సంబంధిత మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చాంబర్లో కో తుల బెడద నివారణపై డీఎఫ్ఓ జోజి, డిపిఓ యాదయ్య, మెదక్, నర్సాపూర్, తూప్రాన్ మున్సిపల్ కమిషనర్స్ తో కలెక్టర్ ప్రతిమాసింగ్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెదక్ జిల్లాలో కోతుల బెడద తీవ్ర రూపం దాల్చడంతో అనేక పర్యాయాలు రైతుల నుండి ప్రజల నుండి పంటలను ధ్వంసం చేస్తున్నాయని, ఇండ్లలో దూరి ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయని, చదువుకునే విద్యార్థిని విద్యార్థులు కూడా వీటి దాడిలో గాయపడ్డ సన్నివేశాలు ఉన్నాయనీ ప్రజావాణిలో అనేక విన్నపాలు రావడం జరిగిందని, అనేకమంది ప్రజలు , రైతులు కోతులతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని వాటి నుండి పూర్తిగా విముక్తి చేయాలనే సదుద్దేశంతో క్షేత్రస్థాయిలో రైతుల పంటలను కాపాడాలని, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, ప్రజల సహాయ సహకారాలు తీసుకోవాలని కలెక్టర్ ప్రతిమాసింగ్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.కోతులను పట్టడానికి వాటిని తరలించడానికి అవసరమయ్యే నిధులపై , ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద సంస్థలు, ప్రజల సహాయ సహకారాలు ఉంటాయన్నారు కోతులను పట్టిన వెంటనే స్థానిక అటవీ అధికారుల ఎఫ్ఆర్ఓ సహకారంతో నిర్మల్ జిల్లాకు తరలించి కుటుంబ నియంత్రణ పద్ధతి ద్వారా వాటిని అక్కడే విడిచి పెట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కోతుల బెడద నియంత్రణ ఒక ఉద్యమంలో చేపట్టి
ముందుకు వెళ్లినట్లయితే దశలవారీగా వాటి నిర్మూలించడానికి అందరి సహాయ సహకారాలు అందుతాయని తద్వారా కోతుల నియంత్రణ జిల్లాగా మెదక్ జిల్లా అని తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో సంబంధిత జిల్లా అటవీ అధికారి జోజి, డిపిఓ యాదయ్య మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఒక బ్రోకర్: అరిగే రమేష్ కుమార్

- అంజనేయులు గౌడ్‌కు ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి లేదు
- రాజకీయాలను అడ్డుపెట్టుకుని అక్రమ సంపాదనే ధ్యేయం
- బహిరంగ చర్చకు సిద్ధం: డీసీఎంఎస్ ఉపాధ్యక్షులు అరిగే రమేష్‌కుమార్



**కొల్చారం, ఆగస్టు 19 (జనంసాక్షి):**
కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అంజనేయులు గౌడ్‌కు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డిని విమర్శించే స్థాయి లేదని డీసీఎంఎస్ ఉపాధ్యక్షుడు అరిగే రమేష్‌కుమార్ అన్నారు. గతంలో తన కుటుంబం, తన భార్యపై ఆరోపణలు చేసిన అంజనేయులు గౌడ్‌కు తనను విమర్శించే అర్హత లేదని పేర్కొన్నారు. బుధవారం కొల్చారం మండల కేంద్రంలోని బాబా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ మండల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు.
అంజనేయులు గౌడ్ రాజకీయాలను అడ్డుపెట్టుకుని అక్రమ సంపాదనకు పాల్పడుతున్నారని రమేష్‌కుమార్ ఆరోపించారు. తాను 20 ఏళ్లుగా సర్పంచ్‌గా, ఎంపీపీగా, జెడ్పీటీసీ సభ్యుడిగా, డీసీఎంఎస్ ఉపాధ్యక్షుడిగా ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో కొనసాగుతున్నానన్నారు. తాము ఆస్తులు అమ్ముకుంటూ రాజకీయాల్లో కొనసాగుతున్నామని, ఎలాంటి పదవులు చేపట్టకుండానే అంజనేయులు గౌడ్ ఆస్తులు కూడబెట్టుకున్నారని ఆరోపించారు.
అంజనేయులు గౌడ్ వల్ల నర్సాపూర్ నియోజకవర్గానికి ఒక్క పైసా అభివృద్ధి జరగలేదని విమర్శించారు. ఈ అంశంపై బహిరంగ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని రమేష్‌కుమార్ సవాల్ చేశారు. పార్టీ అధ్యక్షుడు రాంపల్లి గౌరీశంకర్, యువత విభాగమ అధ్యక్షుడు సంతోష్‌రావు సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రవితేజ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ముత్యంగారి మేఘమాల సంతోష్ కుమార్, మాజీ ఎంపీపీ మంజుల కాశీనాథ్, సర్పంచులు, మాజీ జడ్పిటిసిలు, టిఆర్ఎస్ నాయకులు నరేందర్ రెడ్డి, దొడ్ల ఆంజనేయులు ఆరే రవీందర్ అరిగే రమేష్, కొమ్ముల యాదగౌడ్ దుర్గాప్రసాద్ మంగలి శ్రీనివాస్, నాదరి సత్య నారాయణ కరెంట్ రాజా గౌడ్, గౌరీ శంకర్ కొల్చారం మండల బారాస పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ఉర్సు ఉత్సవాలకు ముస్తాబు

**పుల్కల్, ఆగస్టు19 (జనంసాక్షి):** మండలంలోని సింగూరులో కొలువైన హజ్రత్ మహ్మద్ ఫీర్ బాబాన్ షా వలీ దాదా హజ్రత్ 81వ ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ నెల 26, 27, 28 తేదీల్లో మూడు రోజులపాటు ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు దర్గా పీఠాధిపతి మహ్మద్ అబీద్ హుస్సేన్ సత్తరుల్ ఖాద్రీ సాహెబ్ తెలిపారు.కులమతాలకు అతీతంగా వేలాది మంది భక్తులు ఉర్సు ఉత్సవాలకు హాజరవుతారని పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. 26న గంధం, చాదర్ ఊరేగింపు, ఉర్సు ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 26న గంధం, చాదర్‌ను ఇంటి నుంచి దర్గాకు తీసుకెళ్లి ప్రత్యేక కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు పీఠాధిపతి తెలిపారు. 27న సాయికుమార్ సమక్షంలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తామని, అదే రోజు సాయంత్రం నాతే మైఫిల్ సమా, అన్నదాన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.

**ప్రముఖుల హాజరు:** ఉర్సు ఉత్సవాలకు అన్నసాగర్ దర్గా పీఠాధిపతి హజ్రత్ సూఫీ షా మహ్మద్ ఖలీల్ హుస్సేన్ ఉర్ఫ్ జహీద్ హుస్సేన్ సత్తరుల్ ఖాద్రీ ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేయాలని దర్గా పీఠాధిపతి కోరారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం వేడుకలు

- చేర్యాలలో జెండా ఆవిష్కరణ, బైక్ ర్యాలీ




**చేర్యాల, ఆగస్టు 19(జనంసాక్షి):** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా చేర్యాల మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం జెండా ఆవిష్కరణ కార్యక్రమంతో పాటు బైక్ ర్యాలీ నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లింగంపల్లి బాబు, ఉపాధ్యక్షులు వల్లూరు విజయ్ కుమార్, కార్యదర్శి మెడబోయిన లింగం, సహాయ కార్యదర్శి మాదాసు నరసింగరావు, కార్యవర్గ సభ్యులు తాటికొండ సుభాష్ చారి, కుంటి ఉదయ్ కుమార్, యట మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఫోటోగ్రఫీ రంగంలో కృషి చేస్తున్న వారందరికీ అసోసియేషన్ తరపున ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఫోటోగ్రాఫర్ల సమస్యల పరిష్కారం కోసం అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తుందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సభ్యులందరికీ అధ్యక్షుడు లింగంపల్లి బాబు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవం



**నారాయణపేట, ఆగస్టు 19(జనంసాక్షి):**
ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవాన్ని బుధవారం నారా యణపేట జిల్లా కేంద్రంలో ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఫోటోగ్రాఫర్ పితామహుడు చార్లెస్ డాగూరే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్య క్రమంలో ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి, వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శ వినోద్, సీనియర్ ఫోటోగ్రాఫర్లు రాము సోలాపూర్, బస్వ రాజ్, నాగరాజ్, మనోహర్, శివ శారీ, బండి నాగరాజ్, పుండన్, నందు, రాజు అరవింద్, మోహన్, భాను, స్టిల్ రాజు, సీనియర్, జూనియర్ ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బూట్లు బ్యాగులు సాక్సులు



**మల్దకల్, ఆగస్టు 19 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల ఎంఆర్‌సి భవనానికి విద్యార్థుల కోసం బూట్లు, బ్యాగులు, సాక్సు వచ్చాయి. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేసినందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల కస్తూరిబా గాంధీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు వీటిని పంపిణీ చేస్తారు. మొత్తం మండలంలోని 5 098 పాఠశాల విద్యార్థులు, 260 మంది కళాశాల విద్యార్థులు,405 కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులు ఉన్నారు.ప్రభుత్వము కిట్లు ఇవ్వడానికి గతంలో ప్రకటించింది. పాఠశాలను ప్రారంభం నాటికి పంపిణీ చేస్తామని చెప్పిన మూడు నెలల తర్వాత రావడం జరిగింది. త్వరలోనే పాఠశాలలకు పంపిణీ చేయడానికి సిద్ధమవుతున్నారు.

# కులం పేరుతో దూషణ

- కాంగ్రెస్ యూత్ నేతపై చర్యలకు డిమాండ్
- బండరాయిపాకుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన ం సంఘం
- అధ్యక్షులు మిద్దె నరసింహ ఖండన

రేవల్లి, ఆగస్టు 16 (జనంసాక్షి)
ఏదుల మండలంలోని చీర్కపల్లి గ్రామ వాట్సాప్ గ్రూపులో ఓ వీడియో పెట్టిన విషయంలో కులం పేరుతో దూషించిన రేవల్లి మండల కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ జమ్మి మల్లేష్ పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రేవల్లి మండల కేంద్రానికి కేంద్రంలోని బండరాయిపాకుల గ్రామానికి చెందిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మిద్దె నరసింహ డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏదుల మండలంలోని చీరకపల్లి గ్రామానికి చెందిన పానుగంటి నితిన్ కుమార్ గోపాల్పేట్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కుడి మేఘారెడ్డి పై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోను చీర్కపల్లి గ్రామ వాట్సాప్ గ్రూపులో షేర్ చేశారు. దీనిపై గాంధీనగర్‌కు చెందిన రేవల్లి మండల కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ జమ్మి మల్లేష్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ, నితిన్ కుమార్‌ను ఉద్దేశించి అనుచిత పదజాలంతో దూషించడంతో పాటు కులం పేరుతో అవమానకరంగా మాట్లాడినట్లు ఆరోపణలు వచ్చాయి.
ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మిద్దె నరసింహ తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో ఒక వ్యక్తిని కులం పేరుతో దూషించడం రాజ్యాంగ విరుద్ధం, చట్టరీత్యా నేరం. ఇలాంటి వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.
బాధితులకు న్యాయం చేయాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు శాఖ చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం కోరింది.

## మృతుడి కుటుంబానికి
# మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పరామర్శ

• జకినాలపల్లి గ్రామంలో కార్యకర్త కుటుంబానికి ధైర్యం



**ఊర్కొండ, ఆగస్టు 19 (జనంసాక్షి):** ఉర్కొండ మండలంలోని జకినాలపల్లి గ్రామంలో అనారోగ్యంతో మరణించిన మహమ్మద్ గౌస్ పాషా (52) కుటుంబాన్ని మాజీ మంత్రి డాక్టర్ చర్లకోల లక్ష్మారెడ్డి బుధవారం పరామర్శించారు. మృతుడి ఇంటికి వెళ్లిన ఆయన కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. వారి బాధలో తాను కూడా భాగస్వామినని, ప్రతి విషయంలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కుటుంబ పెద్దను కోల్పోవడం తీరని లోటు అని, అలాంటి క్లిష్ట సమయంలో అందరం కలిసి అండగా నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, సర్పంచ్ శేఖర్ యాదవ్, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి
## కుటుంబానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి అండ



**గోపాల్‌పే, ఆగస్టు19 (జనంసాక్షి):** మండలంలోని హనుమాండ్ల గడ్డ కాలనీకి చెందిన కొంకలి శివుడు (40) మృతి చెందిన విషయం తెలుసుకున్న గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు గోపాల్‌పేట వ్యవసాయ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మందా సత్యశీలారెడ్డికి సమాచారం అందించారు. వెంటనే ఆయన ఈ విషయాన్ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి స్పందించి బాధిత కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, కష్టకాలంలో వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో తెలుగు బాలయ్య, కొంకలి వెంకటేష్, కొంకలి శివ, డోలు రాములు, కొంకలి శేఖర్, చిన్న, ట్రాక్టర్ రవి, బోడోళ్ల రాములు, ఫీల్డ్ అసిస్టెంట్, డీసీసీ మీడియా అండ్ పబ్లిసిటీ కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ తదితర పార్టీ నాయకులు, కాలనీ వాసులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తరలిస్తున్న
## వాహనం పట్టివేత: ఎస్సై కురుమూర్తి

**కల్వకుర్తి, ఆగస్టు19 (జనంసాక్షి):** ఉప్పునుంతల మండలంలోని దాసర్లపల్లి గ్రామ శివారులో నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు బుధవారం తెల్లవారుజామున పట్టుకున్నారు. దాసర్లపల్లి శివారు నుంచి ఇసుకను తరలిస్తున్న వాహనాన్ని రఘుపతి పేట శివారులో పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వాహనాన్ని స్వాధీనం చేసుకుని డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కురుమూర్తి తెలిపారు. అక్రమ ఇసుక రవాణాపై నిఘా ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కురుమూర్తి హెచ్చరించారు. అక్రమ ఇసుకరవాణాకుపాల్పడే వారిపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని తెలిపారు.




# జిల్లా కమిటీలో ఎన్‌పీఆర్‌డీకి ప్రాతినిధ్యం కల్పించాలి

**చేర్యాల, ఆగస్టు 19 (జనంసాక్షి) :** సిద్దిపేట జిల్లాలో వికలాంగుల జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు విషయంలో డీడబ్ల్యూఓ ఏకపక్ష వైఖరిని నిరసిస్తూ ఎన్పీఆర్డీ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్పీఆర్డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య మాట్లాడుతూ, వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం-2016 అమల్లోకి వచ్చి పదేళ్లు పూర్తవుతున్నప్పటికీ, సిద్దిపేట జిల్లాలో ఇప్పటివరకు జిల్లాస్థాయి కమిటీ ఏర్పాటు చేయలేదన్నారు. చట్టంలోని సెక్షన్ 60, 72 ప్రకారం వికలాంగుల సంక్షేమం, చట్టం అమలు పర్యవేక్షణ కోసం జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాల్సి ఉందని తెలిపారు. కమిటీ ఏర్పాటు చేయాలని ఎన్పీఆర్డీ అనేక సార్లు జిల్లా అధికారులకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ, తమ సంఘాన్ని పక్కన పెట్టి డీడబ్ల్యూఓకు అనుకూలంగా ఉన్నవారికే సమాచారం అందించి కమిటీలో చేర్చుకోవడం చట్ట ఉల్లంఘనగా పేర్కొన్నారు. డీడబ్ల్యూఓ ఏకపక్ష వైఖరిని మార్చుకోకపోతే వికలాంగుల సంక్షేమ శాఖ ప్రభుత్వ కార్యదర్శికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. అప్పటికీ స్పందన లేకుంటే కమిటీ రద్దు చేసే వరకు జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని స్పష్టం చేశారు. అలాగే ఆర్పీడీ చట్టంలోని సెక్షన్ 38 ప్రకారం అధిక మద్దతు అవసరమైన వికలాంగులకు ప్రత్యేక రాయితీలు కల్పించాలని, చట్టం అమలుపై ప్రభుత్వ అధికారులకు అవగాహన కల్పించాలని కోరారు.



కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు జి.భాస్కర్, అధ్యక్షులు ఎండి.సాజిద్, తుమ్మలపల్లి అనిల్, తాండ్ర సత్తయ్య, బయ్యారపు ఆంజనేయులు, పర్వతం మల్లయ్య, ప్రభాకర్, శ్రీనివాస్, వేల్పుల యాదగిరి, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

• అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న తహసిల్దార్ జ్యోతి, ఎస్సై గురుస్వామి



**అయిజ, ఆగస్టు 19(జనంసాక్షి):** అయిజ మండల ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అయిజ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో వేడుకలు జరుపుకున్నారు. ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్యు రే చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ జ్యోతి ఎస్సై గురు స్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఆసుపత్రి వైద్యులు శ్వేతా హారిక సూపర్వైజర్ ఓబులేష్, మండల ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం నాయకులు రామకృష్ణ, మల్లికార్జున్, తిరుమలేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల క్షేమం కోసమే వరుణ యాగం

• మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్



**వడ్డేపల్లి, 19 ఆగస్టు (జనంసాక్షి):** సకాలంలో వర్షాలు గురించి పంటలు సుభిక్షంగా పండాలని దానికోసమే వరుణ్యాగ పాదయాత్ర చేస్తున్నట్లు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అన్నారు బుధవారం వడ్డేపల్లి మున్సిపాలిటీ శాంతినగర్ నుండి జులకల్ శివాలయం వరకు ఆయన పాదయాత్ర చేశారు ముందుగా కృష్ణ తుంగభద్రా నదుల నుండి తెచ్చిన నీటితో స్థానిక ఈశ్వరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సంప్రదాయ పద్ధతిలో కాడెద్దులతో డప్పులతో వాన దేవుని పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ శాంతినగర్ నుండి రైతులతో కలిసి పాదయాత్ర ప్రారంభించారు జులకల్ దగ్గర ఉన్న శివాలయం కు చేరుకొని ఆలయంలో కొలువైన శివుడికి అభిషేకాలు నిర్వహించారు. సీఎం బాటలోనే తాము నడుస్తూ రైతు నియోజకవర్గ రైతులతో కలిసి వరుణ్యాగ పాదయాత్ర నిర్వహించామని తెలిపారు ఈ యాగంతో దేవుడు కరుణించి వర్షాలు కురిపిస్తాడని నమ్మకం ఉందని రైతులకు మంచి రోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో సుభిక్షకరమైన రోజులను రైతులు చూస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం నాటికి నేటికీ ఎన్నటికీ పేదల రైతుల పక్షపాతి అని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో అలంపూర్ నియోజకవర్గంలోని గ్రామాల రైతులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## దళితవాడల అభివృద్ధిలో వివక్షత - కెవిపియస్ ఆరోపణ



**కల్వేర్, ఆగస్టు 19(జనంసాక్షి):** ఉమ్మడి కల్వేర్, సిర్గాపూర్ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి కెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉమ్మడి మండలాల్లోని గ్రామాల్లో వర్షాకాలంలో దళితవాడల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వాడల అభివృద్ధిలో గ్రామపంచాయితీ అధికారులు వివక్ష చూపిస్తున్నారని ఆరోపించారు. దళితవాడల్లో వీధిలైట్లు లేవని, గడ్డి పెరిగిపోయిందని, గడ్డి మందు పిచికారీ చేయడం లేదని తెలిపారు. సరైన సిసి రోడ్లు, మురికి కాలువలు లేకపోవడంతో వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి అభివృద్ధి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో ప్రతినెల చివరి రోజున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. లేనిపక్షంలో రెవెన్యూ, ఎంపీడీవో కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు ఎస్. గణపతి, బాబురావు, మోహన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కావలి సత్యము పొలంపట్టా పాస్‌బుక్ పోయింది

• ముకురాల,పరిసర గ్రామాలలో దొరికిన వారు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి

**కల్వకుర్తి,ఆగస్టు19,(జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం ముకురాల గ్రామానికి చెందిన కావలి సత్యముకు సంబంధించిన పొలంపట్టా పాస్‌బుక్ పోయింది. బాధితుడు తెలిపిన పాస్‌బుక్‌లోని వివరాల ప్రకారం కావలి సత్యం తండ్రి పేరు మల్లయ్య,పాస్‌బుక్ ఖాతానంబర్ 710గా ఉంది. టీ నంబర్, T03060160528 పాస్ బుక్ ఎక్కడో పోయినట్లు, ఎవరికైనా దొరికితే దానిని భద్రంగా ఉంచికావలిసత్యముకు, లేదా పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని కావలి సత్యం,కుటుంబ సభ్యులు కోరుతున్నారు. పాస్‌బుక్‌ను దుర్వినియోగం చేయకుండా, దొరికిన వారు సమీప పోలీస్‌స్టేషన్ లేదా సంబంధిత వ్యక్తులకు అప్పగించాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ప్రభుత్వ సేవల్లో పట్టాదారు పాస్‌బుక్‌కు సంబంధించి డూప్లికేట్ మాత్రం తమ దగ్గరఅందుబాటులో ఉంది అని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. పొలంపట్టాపాస్ బుక్‌ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు 63015653790, 9100663571,9959453790.





## ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవం




**వడ్డేపల్లి, 19 ఆగస్టు (జనంసాక్షి):** వడ్డేపల్లి 187 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవన్నీ పురస్కరించుకొని మండల ఫోటో గ్రాఫర్లు దినోత్సవాన్ని ఘనముగా జరుపుకున్నారు. శాంతినగర్‌లోని ఒకే ఒక్కడు ఫోటో స్టూడియో ముందు జెండా ఆవిష్కరణ చేసి, ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్రే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్ మాట్లాడుతూ జ్ఞాపకాలను ప్రజలను చేసే ఫోటోగ్రఫీతో తమకు వీడని బంధం ఉందని ఫోటోగ్రఫీ వృత్తి ఎంతో పవిత్రమైనదని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్ ఒకే ఒక్కడు, శాంతి రాజు, రషీద్, రామకృష్ణ, అంజి, అబ్బా స్, జోసెఫ్ రాజు, కమల్, తిరుమలేష్, జాన్, రవి, రాము పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగపరచుకోవాలి

- గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య
- అల్లాపూర్‌లో ఇందిరమ్మ గృహం ప్రారంభం



**రాయికోడు, ఆగస్టు 19(జనంసాక్షి):** ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నిటిని అర్హులందరూ సద్వినియోగ పరచుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య స్పష్టం చేశారు. బుధవారం మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామంలో యు నాగమణి, మల్లన్న నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును డిసిఎంఎస్ మాజీ చైర్మన్ సిద్దన్న పాటిల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నరసింహులు, స్థానిక సర్పంచ్ చరణ్ కుమార్, ఉప సర్పంచ్ గోపాల్, పలువురు మండల నాయకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అందు లో భాగమే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు అని తెలియజేశారు.రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో రైకోడ్ మండలంలో వందల కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నా యని తెలియజేశారు. అర్హులందరికీ నూతనంగా ఇందిరమ్మ మంజూ రు చేయనున్నట్లు చెప్పారు. అనంతరం మల్లన్న దంపతులు అతిథు లందరినీ శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్ర మంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్, వీరభద్ర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పి బసవరాజ్ పటేల్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యాన్ రెడ్డి,మాజీ అధ్యక్షులు ఏ.ప్రభాకర్, ఎంపీడీవో ఎంఏ షరీఫ్, ఏఈ దేవయ్య, పలు గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అల్లా పూర్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో బోరు ఏర్పాటు

- మయూరి నగర్ అభివృద్ధికి సహకారం: ఎమ్మెల్యే



**రామచంద్రాపురం, ఆగస్టు 19 (జనం సాక్షి):** మయూరినగర్ కాలనీ అభివృద్ధి కి అన్నివిధాలా సహకరిస్తామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. కాలనీలో రూ.5.75 లక్షల సొంత నిధులతో ఏర్పాటు చేసిన బోరు ను బుధవారం ఆయన ప్రారంభిం చారు. ప్రభుత్వ నిధులతో పాటు సొంత నిధులతోనూ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. బీరప్ప ఆలయ నిర్మాణానికి శ్రీకారం: రామచంద్రాపురం డివిజన్‌లోని ఈఎస్ఐ ఆసుపత్రి సమీపంలో నిర్మించనున్న బీరప్ప దేవాలయ నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆలయ నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అంజయ్య, నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, కాలనీ అసోసియేషన్, కురుమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి.. 3గురు అరెస్ట్

**గద్వాల,ఆగస్టు 19 (జనంసాక్షి):** గద్వాల పట్టణంలో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించారు.పట్టణంలోని రాఘవేంద్ర కాలనీ సమీపంలో ఓ ఇంట్లో రహస్యంగా జూదం జరుగుతుందన్న సమాచారంతో పట్టణ ఎస్ఐ కల్యాణ్ కుమార్ అధ్వర్యంలో పోలీసు బృందం ఆకస్మిక దాడి చేసింది.పోలీసులను చూడగానే పారిపోయే దుకు యత్నించిన వారిలో 3మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.7,500 నగదు, 2 బైకులు, 3 సెల్ ఫోన్లు, పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నారు.రోజురోజుకు పట్టణంలో జూదం, పేకాటలు యువతను పట్టి పీడిస్తున్నాయని, అప్పులపాలై కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. పోలీసులు మాత్రం పర్మనెంట్ గా ఇలాంటి స్థావరాలపై నిఘా పెంచి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, ఇందులో ఇతర నిందితుల వివరాలు కూడా రాబట్టే పనిలో ఉన్నామని ఎస్ఐ కల్యాణ్ కుమార్ తెలిపారు. జూదానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే



**మల్దకల్, ఆగస్టు 19 (జనంసాక్షి):** మండల పరిధిలో బిజ్వారం గ్రామంలో బుధవారం గ్రామానికి చెందిన ఆశన్న,దాసరిపల్లి గ్రామానికి నర్సింహులుకు నూతన గృహప్రవేశానికి ఎమ్మె ల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులను తో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవడం జరిగినది. ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడత లో త్వరలో కూడా అర్హులైన లబ్ధిదారులు కు మంజూరు ఏవిధంగా కృషి చేస్తామని తెలిపారు.

ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డికి,గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి గద్వాల నియోజకవర్గ ప్రజలందరి తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు,సత్య రెడ్డి,మాజీ ఎంపీపీ రాజారెడ్డి, సర్పంచ్ వెంకటేష్, మాజీ సర్పంచ్ భరత్ రెడ్డి, నాయకులు రమేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మైలగడ్డ చంద్ర శేఖర్, కిట్టు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దివంగత ఫోటోగ్రాఫర్ శేఖర్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం

- ఫోటోగ్రాఫర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు శేఖర్



**కెటి దొడ్డి, ఆగస్టు 19(జనంసాక్షి):** 187వ ప్రపంచ ఫోటోగ్రాఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని కెటి దొడ్డి మండలం నందిన్నె గ్రామంలో స్థానిక ఫోటోగ్రాఫర్లు మానవత్వాన్ని చాటుకున్నారు. మూడేళ్ల క్రితం అకాల మరణం చెందిన ఫోటో గ్రాఫర్ శేఖర్ రెడ్డి నివాసానికి వెళ్లిన జిల్లా ఫోటోగ్రాఫర్ల సంఘం నాయకులు, సభ్యులు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. శేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్ శేఖర్ రెడ్డి కుమార్తె బాధ్యతలు, వివరాలు అడిగి తెలుసుకున్న నాయకులు, ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసానిచ్చారు. అనంతరం శేఖర్ రెడ్డి కుమార్తెకు రెండు జతల దుస్తులు, పండ్లు, బిస్కట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు శేఖర్, జిల్లా కోశాధికారి వెంకట రాములు, ఫోటోగ్రాఫర్లు కుమార్, యోబు, ప్రశాంత్, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

# అరుణ్ క్లినిక్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



**అమరచింత, ఆగస్టు 19 (జనంసాక్షి):** మండలం కేంద్రంలోని టౌన్ నూతన కాంప్లెక్స్ లో బుధవారం నాడు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అరుణ్ క్లినిక్ ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టరు ప్రజలకు మంచి వైద్యం అందించినప్పుడే గుర్తింపు వస్తుందని ఆయన అన్నారు.అదేవిధంగా డాక్టర్ అరుణ్ కుమార్ ఎమ్మెల్యే కు బీపీ చెప్పకు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమరచింత మాజీ మున్సిపల్ చైర్మన్ మంగ లావణ్య రాజేందర్ సింగ్ పట్టణ అధ్యక్షులు నరసింహులు గౌడ్ నాగభూషణ్ గౌడ్ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు అబ్రహం కావలి విజయ్ కొరి శీను సాకలి డ్రైవర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఒక చిత్రం ఒక చరిత్రను తెలుపుతుంది



**రాజాపూర్, ఆగస్టు 19(జనంసాక్షి):** మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలిలో ప్రపంచ ఫోటోగ్రఫీ సందర్భంగా మండల ఫోటో గ్రాఫర్లు లూయిస్ డాగ్యురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం సర్పంచ్ రామాకృష్ణ ఫోటో గ్రాఫి జెండా ను ఆవిష్కరించారు. సర్పంచ్ మాట్లాడుతూ తాను మొదటి ఫోటో గ్రాఫర్ ని అని గుర్తు చేశారు. పలువురు మాట్లాడుతూ ఒక చిత్రం కొన్ని చరిత్రలను తెలుపుతాయని, ఒక ఫోటో జీవితంలో కోల్పోయిన ఎంతో మందిని నిత్యం మన మధ్య నే ఉన్నట్టు గుర్తుచేస్తుంది. అని ఫోటో గొప్పతనాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ యూనియన్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, పవన్ నరేందర్, వెంకటయ్య, యాదయ్య, ముస్తఫా, గణేష్, రమేష్, శేఖర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# నవాబుపేటలో సైబర్ నేరాలపై పోలీసుల విస్తృత అవగాహన

- డిజిటల్ వేదికలపై అప్రమత్తత అవసరం



**నవాబుపేట, ఆగస్టు 19 (జనంసాక్షి):** ప్రస్తుత సమాజంలో సాంకేతికతతో పాటు సైబర్ మోసాలు కూడా పెరిగి పోతున్నాయని, ప్రజలు డిజిటల్ వేదిక లపై ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని నవాబుపేట పోలీసులు హెచ్చరించారు. ఈరోజు నవాబుపేట పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా ప్రజలకు సైబర్ నేరాల పట్ల, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల పోలీసులు విస్తృతంగా అవగాహన కల్పించారు.

**ఈ కార్యక్రమంలో పోలీసులు వివరించిన ముఖ్యమైన అంశాలు:**

**1. సైబర్ నేరాలు అంటే ఏమిటి?**

ఇంటర్నెట్, మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా, ఆన్‌లైన్ బ్యాంకింగ్ తదితర డిజిటల్ వేదికలను ఆసరాగా చేసుకుని కేటుగాళ్లు చేసే మోసాలను సైబర్ నేరాలు అంటారు. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు రక రకాల కొత్త మార్గాల్లో అమాయక ప్రజలను ఎలా బురిడీ కొట్టిస్తు న్నారో, సమాజంలో జరుగుతున్న ప్రధాన సైబర్ నేరాల రకాలను పోలీసులు ఉదాహర ణలతో సహా వివరించారు.

**2. OTP / PIN / పాస్‌వర్డ్ మోసాలు (అధికారుల పేరిట ఫోన్లు):**

సైబర్ నేరగాళ్లు తరచూ బ్యాంక్ అధి కారులు, పోలీస్ అధికారులు, లేదా టెలికాం KYC సిబ్బంది పేరుతో ప్రజలకు ఫోన్ కాల్స్ చేస్తుంటారని పోలీసులు తెలిపారు. మీ అకౌంట్ బ్లాక్ అయిందని, లేదా కేవైసీ అప్‌డేట్ చేయాలని భయపెట్టి వివరాలు గుంజుతారని పేర్కొన్నారు. ఇలాంటి ఫోన్ కాల్స్ నమ్మి మీ మొబైల్ నంబరుకు వచ్చే OTP, మీ ATM PIN, కార్డ్ వెనుక ఉండే సివివి నంబర్, లేదా UPI PIN (PhonePe, Google Pay పిన్స్)లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోకూడదని స్పష్టం చేశారు. ఏ బ్యాంక్ లేదా ప్రభుత్వ సంస్థ కూడా మీ రహస్య పిన్ నంబర్లను అడగదని గుర్తుంచుకోవాలన్నారు.

తెలియని లింకులపై క్లిక్ చేయవద్దని, ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే '1930' హెల్ప్‌లైన్ నంబరుకు కాల్ చేయాలని లేదా నవాబుపేట పోలీసులను సంప్ర దించి ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు పిలుపునిచ్చారు.

## చినుకు పడితే చిత్తడే..
## చాకలపల్లి రోడ్డుపై విద్యార్థుల తిప్పలు!



**గోపాలపేట, ఆగస్టు 19 (జనంసాక్షి):** చాకలపల్లి రహదారి వర్షం పడితే చాలు చిత్తడిగా మారి విద్యార్థులకు, వాహనదారులకు కష్టాలు తెచ్చిపెడుతోంది. రహదారిపై ఏర్పడిన గుంతల్లో వర్షపు నీరు నిలవడంతో బురదమయంగా మారుతోంది. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ఈ రహదారిపై రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంతలు నీటితో నిండిపోవడంతో వాటి లోతు తెలియక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రతిరోజూ ఈ మార్గంలో విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, గ్రామీణ ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. రహదారి దుస్థితిపై అధికారులు వెంటనే స్పందించి గుంతలను పూడ్చడంతో పాటు శాశ్వత మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని వర్షాకాలంలో మరిన్ని ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

### అసంపూర్తి నిర్మాణాలకు
## ఉప్పల ట్రస్ట్ సామాగ్రి అందజేత



**వెల్దండ, ఆగస్టు 19(జనంసాక్షి):** నాగర్‌కర్నూలు జిల్లా వెల్దండ మండలం ఉమ్మడి పోతేపల్లి గ్రామంలోని అసంపూర్తి గృహ నిర్మాణాలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మ న్ ఉప్పల వెంకటేష్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణంలో ఫినిషింగ్ కొరకు సిమెంట్ ఇవ్వడం జరిగింది. బుధవారం నిరుపేద కుటుంబాలకు దాసరి బిట్టి లావణ్య భర్త కొండల్ పోతేపల్లి గ్రామం,మరియు రాత్లావత్ చందర్ తండ్రి పాండ్యా సిలోని బావి తండ ఇంటి నిర్మాణం కోసం సిమెంట్ బస్తాలను అందజేశారు ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో వెల్దండ మండల బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు అంజి మాస్టర్, పోతేపల్లి గ్రామం ఉప సర్పంచ్ శారద బాలయ్య గౌడ్, రాత్లావత్ లచ్చి రామ్ నాయక్ తుకారాం నాయక్, జనిగల శ్రీకాంత్, వార్డు మెంబర్ గోరటి అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మహిళ మృతదేహం



**రాజాపూర్, ఆగస్టు 18 (జనం సాక్షి):** మండలంలోని రంగారెడ్డి గూడ హెచ్.పీ. పెట్రోల్ పంపు సమీపంలో, NH-44 రహదారి పక్కన సుమారు 35-40 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని మహిళ మృతదేహం అనుమానాస్పద స్థితిలో లభ్యమైంది. కుడి చేతి బోటనవేలు పై త్రిశూలంతో టాటూ ఉన్నదని, ఎవరైనా ఈ మహిళను గుర్తించినట్లయితే లేదా ఆమెకు సంబంధించిన ఏదైనా సమాచారం తెలిసినట్లయితే, రాజాపూర్ పోలీస్ స్టేషన్‌ను క్రింది నంబర్లలో సంప్రదించగలరని ఎస్సై రాజాశేఖర్ తెలిపారు. ఎస్సై రాజాపూర్ - 8712659347
సీఐ జడ్చర్ల రూరల్- 8712659315
పీఎస్ రాజాపూర్ - 8712665216

## గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని లక్ష్యాలను సాధించాలి

- పోటీ పరీక్షల అభ్యర్థులకు గ్రంథాలయాలు మంచి అధ్యయన వేదికలు: కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 19 (జనం సాక్షి):** రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులు జిల్లా గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సూచించారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా గ్రంథాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఆయన, అక్కడ చదువుకుంటున్న అభ్యర్థులతో మాట్లాడి వారి చదువు ప్రణాళిక, సన్నద్ధత, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోటీ పరీక్షలకు గ్రంథాలయాలు మంచి అధ్యయన వేదికలని, అందుబాటులో ఉన్న పుస్తకాలు, దినపత్రికలు, స్టడీ మెటీరియల్, డిజిటల్ సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. సమకాలీన అంశాలు పోటీ పరీక్షల్లో కీలకమని, ప్రతిరోజూ దినపత్రికలు చదివి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పరిణామాలపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు.



సామాజిక మాధ్యమాల్లో సమయం వృథా చేయకుండా సాంకేతికతను లక్ష్య సాధనకు ఉపయోగించుకోవాలని సూచించారు.

అభ్యర్థులు ముందుగా తమ లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకుని, సంబంధిత పరీక్ష సిలబస్, పరీక్ష విధానం, గత ప్రశ్నపత్రాలను అధ్యయనం చేయాలని అన్నారు. సమయపట్టిక రూపొందించుకుని క్రమశిక్షణతో చదవడం, పునశ్చరణ, మాక్ టెస్టులు, గత ప్రశ్నపత్రాల సాధన ద్వారా పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. గ్రంథాలయంలో చరిత్రకు సంబంధించిన



18,108 పుస్తకాలు, తెలుగు 9,768, ఆంగ్లం 3,632, హిందీ 2,874, ఉర్దూ 1,726 పుస్తకాలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. పోటీ పరీక్షలకు అవసరమైన తాజా సమాచారంతో మరో 2,907 పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. యువతలో అపారమైన ప్రతిభ ఉందని, దానిని సరైన దిశలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, గ్రంథాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ సాధనకై చలో హైదరాబాద్ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 19(జనంసాక్షి);** తెలంగాణ రాష్ట్ర కంట్రీ బ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని ఆగస్టు 23వ తేదిన చలో హైదరాబాద్ కార్యక్రమం పోస్టర్లను భోజన విరామ సమయంలో స్థానిక గద్వాల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల టీచర్ కాంప్లెక్స్ యందు,పీఎం శ్రీ అనంతపురం హైస్కూల్ ప్రైమరీ స్కూల్ కాంప్లెక్స్ నందు పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ నరసింహ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం సిపిఎస్ విధనాన్ని రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న హిమాచల్, జార్ఖండ్, చత్తీస్‌ఘడ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాలలో పాత పెన్షన్ విధానాన్ని తెచ్చినట్లుగానే తెలంగాణలో కూడా తీసుకు రావాలని కోరారు. ఆగస్టు 23వ తేదిన చలో హైదరాబాద్ కార్యక్రమంకు రాష్ట్రంలోని 2.6 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయుల భవిష్యత్ కోసం భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సభకు మన జిల్లా నుంచి అధిక సంఖ్యలో ఉద్యోగ,ఉపాధ్యాయులు పాల్గొని విజవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీయస్ యూనియన్ బాధ్యులు మహిమూద్, రవి శంకర్,



రమేష్, షైక్షావలి, శిరీష, యూనియన్ నాయకులు యునస్ పాషా,రవి కుమార్, మరిడి శ్రీకాంత్, రజిని,సురేష్, సుధా రాణి తదితరులు పాల్గొన్నారు.

## వెల్దండ గ్రామ తొలి సర్పంచ్ బిక్కుమండ్ల ముత్యాలు వర్ధంతి వేడుకలు

**వెల్దండ, ఆగస్టు 19 ( జనంసాక్షి):** మహాత్ములు కొందరి పుడతారు పుట్టక కొందరు మహాత్ములవుతే మొదటి కోవ గాంధీజీ అయితే రెండో కొవకు చెందినవారు బిక్కు మండ్ల ముత్యాలు వెల్దండ కల్వకుర్తి ప్రాంతాలకు జాతిపితగా నిలిచారు అనితరా సాధ్య మైన బాపూజి బాటలో నడిచిన దేశానికి ఆదర్శంగా నిలిచారు స్వాతంత్ర సమర యోధులు వెల్దండ తొలి సర్పంచ్ కల్వకుర్తి తొలి సమితి అధ్యక్షులు బిక్కుమండ్లముత్యాలు ఆశయాలను కొనసాగించాలని వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్నం భూపతిరెడ్డి ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ అన్నారు వెల్దండ మండల ఆర్యవైశ్య సంఘం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులు వెల్దండ గ్రామ తొలి సర్పంచ్ బిక్కుమండ్ల ముత్యాలు 53వ



వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని గ్రామపంచాయతీలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ముత్యాలు విగ్రహం వద్ద తోపాటు కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఉన్న ముత్యాలు సమాధి వద్ద శ్రద్ధాంజలి ఘటించి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర శ్రీను వార్డు నెంబర్ సభ్యులు గుద్దేటి కిష్టాల్ పురుషోత్తం చారి ముదిగొండ రమేష్ పాలాది మల్లేశ్వరి రంగనాథం మారేపల్లి శ్రీను శేఖర్ రేవెల్లి మానస రాజు రమేష్ రాఘవరెడ్డి ఆర్యవైశ్య సభ్యులు వాసవి క్లబ్ అధ్యక్షులు తిరుపతి ఉప్పు ఆంజనేయులు పూరి రమేష్ జగదీశ్వర్ పూరి శివ సంతోష్ కుమార్ బిక్కుమండ్ల శ్రీనివాసులు నాయకులు ఎన్నం కృష్ణారెడ్డి కొయ్యల పుల్లయ్య శంకర్ దాసరి మహేష్ ఈదులపల్లి శ్రీనివాసులు మట్ట భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హైస్కూల్ విద్యార్థులపై వెంటనే విచారణ చేయాలి

- మల్దకల్ మండల అధ్యక్షులు ప్రభువరుణ్

**మల్దకల్, ఆగస్టు 19 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోచదువుతున్న కొంతమంది విద్యార్థులు పాఠశాలకు సక్రమంగా హాజరుకాకుండా చెడు వ్యసనాలకు బానిసలై, చెడు తిరుగుళ్లకు అలవాటు పడుతున్నారని బుధవారం ఎంఈఓ సురేష్ కి పి డి ఎస్ యు మండల అధ్యక్షుడు ప్రభు వరుణ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ప్రభు వరుణ్ మాట్లాడుతూకొంతమంది విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలై తల్లిదండ్రుల మాటలను కూడా గౌరవించకుండా, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది. విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి, విద్యార్థులు చెడు వ్యసనాలకు ఎలా గురవుతున్నారు. పాఠశాలకు ఎందుకు హాజరు కావడం లేదు అనే అంశాలను పరిశీలించాలి విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించి,తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి,



వారి భవిష్యత్తును కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్న చెడు వ్యసనాలను అరికట్టాలి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి,ఈ కార్యక్రమంలో పిడిఎస్యు మల్దకల్ మండల కార్యదర్శి రాజు,నాని పాల్గొన్నారు.

# ఆగస్టు 24 నుంచి ఆటో కార్మికుల సమ్మె

## సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి: ఏఐటీయూసీ



**కల్వకుర్తి, ఆగస్టు 19(జనంసాక్షి):** ఆగస్టు 24 నుంచి చేపట్టనున్న ఆటో కార్మికుల సమ్మెను జయ ప్రదం చేయాలని ఆటో డ్రైవర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) పట్టణ అధ్యక్షుడు దేశం సైదులు పిలుపు నిచ్చారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాల యంలో ఆటో డ్రైవర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో రవాణా రంగ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆటో రవాణా రంగ కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఆటో కార్మికులకు ప్రతి సంవత్సరం రూ.12 వేల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న నిత్యావసరాల ధరలు, నిర్వహణ ఖర్చులతో ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపడుతున్న సమ్మెకు ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. సమ్మెను విజయవంతం చేసేందుకు ఆటో కార్మికులంతా ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఆటో కార్మికులు ఎస్‌కే అమీర్, రాజేష్, ఓర్సు బాలస్వామి, మహేష్, నాగరాజు, లక్ష్మీకాంత్‌రెడ్డి, యాదగిరి, జనార్దన్, పరశురాం గౌడ్, మురళి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి సమీక్ష సమావేశంలో అధికారులకు సర్పంచ్‌ల ప్రశ్నలు



**రాజాపూర్, ఆగస్టు 18(జనంసాక్షి):** రాజాపూర్ మండల స్థాయి సమీక్ష సమావేశం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేయగా, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొని తమ గ్రామాల్లోని పలు సమస్యలపై పలు శాఖల అధికారులకు ప్రశ్నలు వేసి సమాధానం సంతృప్తి కరంగా లేకపోవడంతో , కొంత ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజాపూర్ సర్పంచ్ రామకృష్ణ ఎపియం మండల కేంద్రంలో ఏ కార్యక్రమానికి సమాచారం ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుచ్చర్ కల్ సర్పంచ్, చెన్నె వెల్లి సర్పంచ్ లు ఇందిరమ్మ ఇళ్ల లబ్ది దారుల ఎంపికలో ఇందిరమ్మ కమిటీ కే ప్రాధాన్యత ఇస్తున్నారని, సర్పంచ్ లకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని అధికారులను నిలదీశారు. మండల స్థాయి సమీక్ష సమావేశం లో ప్రత్యేక అధికారి రాధరోహిణి, ఎంపిడిఓ విజయలక్ష్మీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులను ఆందోళనకు గురిచేస్తున్న బీజీఆర్ పాఠశాల

**అయిజ, ఆగష్టు 19 (జనంసాక్షి):** అయిజ మండల కేంద్రం లో సమయ పాలన పాటించని బి జి ఆర్ పాఠశాల, రాత్రి 7 గంటల వరకు కొనసాగిస్తున్న పాఠశాల యాజమాన్యం. ఇష్టానుసారంగా చట్ట విరుద్ధంగా నడుపుతున్న పాఠశాల.

విద్యార్థులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోనై వారి ఆరోగ్యం పై ప్రభావం పడే అవకాశం ఉందని పిడి ఎస్ యు విజ్రుంభన యూ ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మండల ఎం ఈ ఓ సిబ్బందికి విజ్ఞప్తి చేశారు..

విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను దృష్టి లో ఉంచుకొని సరైన సమయ పాలన పాటిస్తూ తరగతులు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.

# సకాలంలో విధులకు హాజరు కాకపోతే చర్యలు: డి ఎం ఎచ్ ఓ



**నారాయణపేట జిల్లా బ్యూరో. ఆగష్టు 19(జనంసాక్షి):** వైద్య సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కాకపోతే చర్యలు తప్పవనీ జిల్లా వైద్య అధికారి జయ చంద్రమోహన్ స్పష్టం చేశారు.బుధవారం ఆయన దామరగిద్ద ప్రాథమిక ఆరో గ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం లో ఈ డి డి క్యాలెం డర్, ఏ ఎం సి రిజిష్టర్, వ్యాధి నిరోధక టీకాల దస్త్రాలు, ఔషదదస్త్రాలు పరిశీలించారు. సిబ్బంది అందరు సమయపాలన పాటించి విధులు నిర్వహం చాలనిహెచ్చరించారు, అలాగే కనుకుర్తి,ఉపకేంద్రం సందర్శించి ఇమ్యునైజేషన్ యాక్టివిటీస్ ను పరిశీలిం చారు. విఠల పూర్ గ్రామంలో బాలింత తల్లు లకు తల్లిపాల గురించి వివ రించి చెప్పారు. వర్షా కాలంలో వచ్చే వ్యాధుల గురించి తీసుకోవాల్సిన ఆహారం అలవాట్ల గురించి సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి వైద్య అధికారిణి డాక్టర్ అంబిక,బిక్షపతి,అరవింద్ జిల్లా కోఆర్డినేటర్, నారా యణ, వెంకట్ రాంరెడ్డి ఫార్మసీ ఆఫీసర్, వెంకటేష్ సూపర్ వైజర్,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి: ఎల్డీఎం శివ

## ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకం కింద బాధిత కుటుంబానికి 2 లక్షల చెక్కు అందజేత

**రేవల్లి, ఆగష్టు 20 (జనంసాక్షి):** ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని లీడ్ బ్యాంక్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివ పిలుపునిచ్చారు. ఏదుల మండలం అనంత పురం గ్రామంలో బుధవారం యూనియన్ బ్యాంకు, సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సమా వేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు.



గ్రామంలో గత 4 నెలల క్రితం అనారోగ్యం తో మరణించిన తైలి లక్ష్మి కుటుంబానికి ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన కింద రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును ఎల్డీఎం శివ, రేవల్లి యూనియన్ బ్యాంక్ మేనేజర్ చేతుల మీదుగా భర్త తైలి వెంకటస్వామికి అందజేశారు.

ఈ సందర్భంగా ఎల్డీఎం శివ మాట్లాడుతూ, ఇన్సూరెన్స్ వలన కుటుంబానికి ఆర్థిక భద్రత ఉంటుంది. కాబట్టి ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ తీసుకోవాలని సూచించారు.

**ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన:** సంవత్సరానికి రూ.20/- మాత్రమే, 18 నుండి 70 సంవత్సరాల వయస్సు గలవారు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.2 లక్షలు, శాశ్వత అంగవైకల్యానికి రూ.1 లక్ష ఇన్సూరెన్స్

**ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన:** సంవత్సరానికి రూ.436/- 18 నుండి 50 సంవత్సరాల వయస్సు గలవారు ఏ కారణంతోనైనా సహజ మరణం సంభవిస్తే రూ.2 లక్షల ఇన్సూరెన్స్ వర్తిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ రేవల్లి మేనేజర్ నూర్ భాషా, డిప్యూటీ మేనేజర్ ప్రకాష్, ఏఎల్డీఎం సాయి, గ్రామ సర్పంచ్ లక్ష్మి సుల్తాన్ నాయుడు, గ్రామ కార్యదర్శి పరుశురాములు, సిఎఫ్ఎల్ కౌన్సిలర్స్ ప్రదీప్ కుమార్, రామకృష్ణ, సరస్వతి, బ్యాంక్ మిత్ర తైలి నాగరాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఒక్క సిసి కెమెరా వందమంది పోలీసులతో సమానం: ఎస్సై సతీష్ రెడ్డి

**నారాయణపేట, ఆగష్టు 19(జనంసాక్షి):** ఒక్క సిసి కెమెరా వందమంది పోలీసులతో సమా నమని ప్రతి గ్రామంలో సి సి కెమెరాలు ఏర్పాటు చేసుకో వాలని నారాయణపేట రూరల్ ఎస్సై సతీష్ రెడ్డి అన్నారు.మన ఊరు మన పోలీస్ కార్యక్రమంలో భాగంగా నారాయణపేట మండలంలోని బుధవారం అభంగాపూర్ గ్రామంలో ప్రజలకు పోలీస్ శాఖ చేపడుతున్న కార్యక్ర మాలు, ప్రజల భద్రతకు తీసుకుంటున్న చర్యలపై రూరల్ ఎస్ఐ సతీష్ రెడ్డి అవగాహన కల్పించారు.





ప్రజలకు పోలీస్ శాఖతో మరింత సన్నిహిత సంబం ధాలు ఏర్పడేలా, గ్రామాల్లో శాంతిభద్రతలు, చట్టపరమై న అంశాలు, ప్రజల భద్రత కు సంబంధించిన సమాచా రాన్ని చేరవేయడంలో పోలీస్ వాల్ ఎంతో ఉప యోగకరంగా ఉంటుందని తెలిపారు.అనంతరం గ్రామ ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ, సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్ లు, అనుమానాస్పద లింకులు, నకిలీ ఆఫర్లు, బ్యాంకింగ్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓ టి పి,పిన్,సి వి వి బ్యాంకు ఖాతా వివరాలు, పాస్ వర్డ్‌లు ఇతరులకు వెల్లడిం చవద్దని సూచించారు.

ఎవరైనా సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్కు సమాచారం అందించాలని, సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఎస్ఐ తెలి పారు. యువత గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదా ర్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.

గ్రామాల్లో నేరాల నియంత్రణ, నేర స్తులను గుర్తించడం, ప్రజల భద్రతను మరింత పటిష్టం చేయడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ముఖ్యమైన కూడళ్లు, ప్రధాన రహదా రులు, రద్దీ ప్రాంతాలు, గ్రామ ప్రవేశ-నిష్క్రమణ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**రేవల్లి, ఆగష్టు 19(జనంసాక్షి):** మండల కేంద్రంలో ఫోటో గ్రాఫర్స్ సంఘం అధ్యక్షుడు టీ.గణేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాని ఘనంగా నిర్వహించారు. స్థానిక ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల వేడుకలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ సమాజంలో జరిగే విభిన్న ఘట్టాలను, మధుర జ్ఞాపకాలను తమ కెమెరాల్లో బంధించి భవిష్యత్ తరాలకు అందించడంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర ఎంతో కీలకమైనదని కొనియాడారు. సాంకేతికత ఎంత మారినప్పటికీ, ఒక ఫోటో చెప్పే భావోద్వేగం వేల మాటలతో సమానమని పేర్కొన్నారు. ఫోటోగ్రఫీ రంగాన్ని నమ్ముకుని జీవిస్తున్న ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి అందరూ తోడ్పడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గణేష్, కుమార్, జానీ, సుధాకర్, భాస్కర్, నాగరాజు, రంజిత్ పాల్గొన్నారు.

## రాజోలిలో పోలీసుల విస్తృత తనిఖీలు



రాజోలి, ఆగస్టు 19 (జనంసాక్షి): మండల కేంద్రంలోని బుధవారం ఎస్ఐ కిరణ్ కుమార్ తనిఖీలు ముమ్మరం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ వాహనదారులను తనిఖీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యే కంగా నిఘా పెట్టారు. అలాగే ద్విచక్ర, ఇతర వాహనాలను ఆపి పత్రాలను పరిశీలించారు. రహదారి భద్రతపై వాహనదారు లకు అవగాహన కల్పిస్తూ, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## స్వతంత్ర సమరయోధులు ముత్యాల ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం

- ఆమనగల్ కౌన్సిలర్ - పాపిశెట్టి రాము



వెల్దండ, ఆగస్ట్ 19 (జనంసాక్షి): స్వతంత్ర సమరయోధులు కల్వకుర్తి తొలి సమితి అధ్యక్షులు వెల్దండ గ్రామ మొదటి సర్పంచు బికుమాండ్ల ముత్యాలు ఆశయాలను ముందుకు తీసుకెళ్దామని ఆమనగల్ కౌన్సిలర్ సభ్యులు పాపిశెట్టి రాము అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాపిశెట్టి రాము మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో కర్నూలులో జైలుకు వెళ్లి అక్కడి నుండి సబర్మతి ఒడ్డున బాబూజీ ఆశ్రమానికి చేరుకొని అక్కడ గాంధీజీని కలిసి స్ఫూర్తిని పొంది బాబాజీ చూపిన బాటలో నడిచిన మహనీయుడని కొనియాడారు. తనకున్న 12 ఎకరాలసొంత వ్యవసాయ పొలనీ పాఠశాలలకు అందజేసి అందరూ విద్యార్థులకు విద్యాదానం చేసిన మహనీయుడు గ్రామపంచాయతీ కార్యాలయాన్ని తన సొంత ఇల్లుగా భావించి అక్కడే ఉండి ప్రజలకు సేవ చేసి అజన్మ బ్రహ్మచారిగా ఉండిపోయారు ఆయన కాలంలోనే వెల్దండకు పాఠశాల విద్యుత్తు సౌకర్యం కల్పించారని అటువంటి మహనీయుల చరిత్రను ముందు తరాలకు అందిద్దామని అన్నారు ఈ కార్యక్రమంలో రిక్రియేషన్ క్లబ్బు అధ్యక్షులు యన్నం శ్రీనివాసరెడ్డి ఉప్పు ఆంజనేయులు శృతిలయ కల్చర్ అకాడమీ చైర్మన్ చిత్తరంజన్ దాస్ పూరి రమేష్ శ్రీను నాయక్ రాఘవేందర్ తో పాటు ఉన్నారు.

## గ్రామాభివృద్ధికి పెద్దపీట ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

- రూ.3.20 కోట్లతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన
- మూడు గ్రామాల్లో మహిళా భవనాల ప్రారంభం
- పంజుగులలో రూ.30 లక్షలతో ధాన్య నిల్వ భవనానికి శ్రీకారం





కల్వకుర్తి,ఆగస్టు19(జనంసాక్షి): కల్వకుర్తిమండలంలోని గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. బుధవారం కల్వకుర్తి మండలంలోని తర్నికల్, తుర్కలపల్లి,పంజుగుల గ్రామాల్లో ఎమ్మెల్యే నారాయణరెడ్డి పర్యటించారు.పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, నిర్మాణం పూర్తయిన మహిళా భవనాలను ప్రారంభించారు.తర్నికల్ గ్రామంలో తుర్కల్ రైల్వే గేట్ నుంచి శ్రీరామ్‌నగర్ వరకు రూ.3.20 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.రహదారి నిర్మాణంతో గ్రామస్థుల రాకపోకలకు మెరుగైన సౌకర్యం కలగనుందని తెలిపారు.అనంతరం రూ.10 లక్షలతో నిర్మించిన మహిళాభవనాన్ని ప్రారంభించారు.తుర్కలపల్లిలో రూ.10 లక్షలతో నిర్మించిన మహిళా భవనాన్ని ప్రారంభించారు. పంజుగులలో రూ.30 లక్షలతో నిర్మించనున్న ఫుడ్ గ్రెయిన్ స్టోరేజ్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అదే గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించిన మహిళా భవనాన్ని ప్రారంభించారు.గ్రామాల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.మహిళలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు.ఈకార్యక్రమాల్లో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్‌యాదవ్, సురేందర్‌రెడ్డి,జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జిల్లెల్ల రాములు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ పసుల రమాకాంత్‌రెడ్డి, శ్రీపురం హరీష్‌రెడ్డి, విజయ్‌భాస్కర్, సర్పంచ్ అంజి, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి డిగ్రీ కళాశాల అభ్యర్థులు జిజ్ఞాస ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ



కల్వకుర్తి,ఆగస్టు19(జనంసాక్షి): కల్వకుర్తిప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి జిజ్ఞాస విద్యార్థుల అధ్యయన ప్రాజెక్టుల ప్రదర్శనలో పాల్గొని ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.శ్రీపాద శర్వాణి బుధవారం తెలిపారు. అర్థశాస్త్రం, భౌతికశాస్త్రం, చరిత్ర,వృక్షశాస్త్ర విభాగాలకు చెందిన విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక, సామాజిక,ఆర్థిక,చారిత్రక అంశాలపై చేపట్టిన అధ్యయనాలను ప్రదర్శించారు. క్షేత్రస్థాయిలో సేకరించిన సమాచారంతో ప్రాజెక్టులను రూపొందించి, పరిశోధన విధానం, సమాచార విశ్లేషణ, ఫలితాలు, సూచనలను న్యాయనిర్ణేతలకు వివరించారు.
ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. జిజ్ఞాస అధ్యయన ప్రాజెక్టులు విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించేందుకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. తరగతి గదిలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి ప్రదర్శించడం ద్వారా విశ్లేషణాత్మక ఆలోచనా సామర్థ్యం పెరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో పలు అంశాలను ప్రదర్శించడం విద్యార్థుల సృజనాత్మ కతకు నిదర్శనమన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, శ్యాంసుందర్, చంద్రశేఖర్ గౌడ్,శ్రీమతిబాయి,విద్యార్థులు పాల్గొన్నారు.

## కెమెరాతో సమాజానికి వెలుగు చూపిస్తున్న ఫోటోగ్రాఫర్లు

- ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు..
- ఫోటోగ్రాఫర్ల సంఘ భవనం మంజూరు పై సబ్ కలెక్టర్ ఉ ఉమా హారతికి వినతి పత్రం...



నారాయణఖేడ్, ఆగస్టు 19 (జనంసాక్షి): ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్క రించుకొని నారాయణఖేడ్ స్థానిక ఫోటోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు మంగల్పేట్ దుర్గాభవాని నుంచి శివాజీ చౌక్ వరకూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు దశాబ్దాలకు పైగా ఫోటోగ్రఫీ రంగంలో సేవలందిస్తున్న సీనియర్ ఫోటోగ్రాఫర్లు గుండప్ప, అనిల్, వీరేశం, శరణప్పను శాలువాలతో ఘనం గా సన్మానించారు. కార్యక్రమంలో యువ ఫోటోగ్రాఫర్లు బాలు, గోపి, కాశీ, దిగంబర్, గణేష్, రామ్, గోపాల్, శేఖర్, మురళి, హరీష్, దినేష్, సంగమేష్, కిషోర్, రాజు, శ్రీను, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తున్నాం...**

సంఘం అధ్యక్షుడు బీరప్ప మాట్లాడుతూ.. "ఒక ఫోటో వెయ్యి మాటలతో సమానం. ప్రజా సమస్యలు, ప్రభుత్వ కార్యక్రమాలు, సామాజిక అంశా లను కెమెరా ద్వారా ప్రజల ముందుకు తీసుకురావడంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర కీలకం. ఎండ, వానను లెక్కచేయకుండా, ప్రమాదకర పరిస్థితు ల్లోనూ వాస్తవాలను ప్రజలకు చూపించేందుకు ఫోటోగ్రాఫర్లు కృషి చేస్తున్నారు" అన్నారు.

## 50 సంవత్సరాలు నిండిన విశ్వకర్మలకు పించన్ అందించాలి

- విశ్వకర్మ ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసి ఆర్థికంగా ఎదుగుదలకు తోడ్పాటు అందించాలి
- అఖిలభారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొలే జగన్నాథం



మెదక్, (జనంసాక్షి): 50 సంవత్సరాలు నిండిన ప్రతి విశ్వకర్మలకు 5000 రూపాయల పెన్షన్ అందించాలని తెలంగాణ రాష్ట్ర అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కొలే జగన్నాథం ప్రభుత్వానికి తెలిపారు. తెలంగాణలో ఉన్నటువంటి విశ్వబ్రాహ్మణులకు ప్రతి మన విశ్వబ్రాహ్మణ జాతికి ఇప్పటివరకు తెలంగాణ ప్రభుత్వం కానీ మరి కాంగ్రెస్ ప్రభుత్వం గాని మనకు 50 సంవత్సరాల నిండిన వారికి పించను ఇవ్వక పోవడం అనేది చాలా బాధాకరమని అన్నారు. నేతన్నలకు,గౌడ్స్ కు వారికి 50 సంవత్సరాలు దాటిన వారికి పించను ఇచ్చినట్లు మరి మా విశ్వబ్రాహ్మణులకు కూడా 50 సంవత్సరాలు నిండిన వారికి పింఛన్ ఇవ్వాలని ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి అలాగే బీసీ మినిస్టర్ పొన్నం ప్రభాకర్ గారికి అలాగే పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ గారికి విన్నవించడం జరిగినదని ఇప్పటికే రెండుసార్లు ముఖ్యమంత్రి గారికి వినతి పత్రము ఇవ్వడం జరిగినది మరియు ఇప్పటివరకు దానిపైన ఎలాంటి స్పందనలేదని తెలిపారు. అలాగే మా విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆర్థికంగా ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని, అలాగే ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని మరియు కాసోజు శ్రీకాంతచారి విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పైన ఏర్పాటు చేయాలని తెలిపారు.

## ఆటో ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు

గోపాల్‌పేట, ఆగస్టు 19 (జనంసాక్షి): గోపాల్‌పేట శివారులోని మార్కెట్‌యార్డు-కస్తూర్బాగాంధీ హాస్టల్ ప్రాంతంలో సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల వివరాల ప్రకారం.. శానాయిపల్లికి చెందిన మండ్ల బాలకిష్టయ్య (55), గోపాల్‌పేటకు చెందిన నల్లబోతుల సుధాకర్ బైక్‌పై వెళ్తుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన ఆటో (టీజీ 34 టీఏ 0548) వారి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బాలకిష్టయ్యకు ముఖం, చేతులు, కాళ్లకు, సుధా కర్‌కు తల వెనుక భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు వారిని ఆసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు గోపాల్‌పేట ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు.ఆటోడ్రైవర్ కత్రావత దివాకర్‌గా పోలీసులు గుర్తించారు.

## ప్రపంచ దినోత్సవం ఫోటోగ్రఫీ వేడుకలు



మిడ్జిల్, ఆగస్టు19 (జనంసాక్షి): మండల కేంద్రంలోని ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని ఫోటోగ్రాఫర్ల యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు మండల అధ్యక్షుడు పాపకంటి మహేష్, జెండా ఎగరవేసి ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నువ్వు మాట్లాడుతూ మనిషి చనిపోయిన జ్ఞాపకాలు గుర్తు పెట్టుకొని ఫోటోలు చూసుకొని ఆ యొక్క మనిషి జ్ఞాపకాన్ని గుర్తు చేసుకుంటారని ఫోటోగ్రఫీ అంటే ప్రపంచంలోనే మరో కళ అని అన్నారు ఈ కార్యక్రమంలో కోటకాబుల సంఘం సభ్యులు పాల్గొన్నారు